ఈనాడు
విజయనగరం
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అందరి సహకారంతోనే జిల్లా అభివృద్ధి



జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి గంటా శ్రీనివాసరావు, చిత్రంలో కలెక్టర్ వివేక్ యాదవ్ తదితరులు

- కొత్తగా పరిశ్రమలకు 1,315 ఎకరాల భూ బ్యాంకు ఏర్పాటు
- 2018 డిసెంబరు నాటికి తారకరామతీర్థసాగర్ పూర్తి చేస్తాం
- అక్టోబరు 2 నాటికి జిల్లాలో మరో లక్ష మరుగుదొడ్ల నిర్మాణం
- చిట్టి గురువుల కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడతాం
- 71వ స్వాతంత్ర్య దినోత్సవంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా వెల్లడి

ఈనాడు-విజయనగరం

పరిపాలనలో సాంకేతికతను జోడించడం ద్వారా వేగవంతమైన అభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం పోలీస్ పెరేడ్ మైదానంలో మంగళవారం ఉదయం జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ వివేక్ యాదవ్, ఎస్పీ పాలరాజులతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు కళ్ల ముందు కదులుతున్నాయన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, డా॥బి.ఆర్. అంబేడ్కర్ లాంటి ఎందరో త్యాగధనుల్ని స్మరించుకోవడం అందరి కర్తవ్యమని చెప్పారు. విభజన జరిగిన రెండేళ్లలోనే రాష్ట్రం రెండంకెల వృద్ధిని సాధించి మన శక్తి సామర్థ్యాల్ని చాటిచెప్పిందన్నారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురైనా అభివృద్ధి, సంక్షేమ రంగాలకు నిధుల కొరత లేకుండా గతంలో లేనివిధంగా ఖర్చు చేశామని చెప్పారు. ప్రభుత్వ శాఖలన్నింట్లో సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అవినీతి రహిత, పారదర్శక పాలన

(మిగతా 6వ పేజీలో)

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



వ్యవసాయ మార్కెట్ కమిటీల పనితీరుపై విమర్శలు లేకపోలేదు. రైతు పండించిన ఉత్పత్తులపై ఒక శాతం పన్ను విధించిన కమిటీలు రైతు సేవలో తాత్సారం చేస్తున్నాయి. జిల్లాలోని కొన్ని చోట్ల కమిటీల పాలక వర్గాలు కాల పరిమితి పూర్తయింది. ఈ కారణంగా ప్రతిఏటా జరగాల్సిన కొన్ని అభివృద్ధి పనులు కూడా సాగడం లేదు. పర్సన్ ఇన్‌ఛార్జులను వీటికి నియమించినప్పటికీ ముందుకు వెళ్లడం లేదు. జిల్లాలోని నాలుగు చోట్ల కమిటీలు ఉన్నాయి. ఐదు చోట్ల పర్సన్‌ఇన్‌ఛార్జుల పాలనలో నడుస్తున్నాయి.



ప్రారంభమైతే ప్రగతే

- 'ఏడాదికో దూడ' పథకానికి ముందడుగు
- పైలట్ ప్రాజెక్టుగా జిల్లా ఎంపిక
- కేంద్రమంత్రి అశోక్ సూచనలతో



జిల్లాలోని పాల ఉత్పత్తికి పెంచేందుకు ఏడాది ఒక దూడ కార్యక్రమాన్ని జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు సూచించారు. ఆ మేరకు మార్కెటింగు, పశుసంవర్ధకశాఖ అధికారులు ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఇంకా అడుగులు పడలేదు. గతంలో ఒక్కో కమిటీ పరిధిలో ఏడాది ఐదు పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి నిధులు ఖర్చు చేసేవారు. ఏడాదికి రూ.లక్ష వరకు ఖర్చు చేసుకునే వెసులుబాటును కల్పించారు. దీంతో సరైన ఫలితాలు రావడం లేదని గుర్తించి సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారు.

బొబ్బిలి, న్యూస్‌టుడే

జిల్లాలోని మార్కెట్ కమిటీలు ఏటా పశువైద్యం పేరుతో నిధులు ఖర్చు చేస్తున్నాయి. ఒక్కో కమిటీ పరిధిలో ఏడాదికి రూ.లక్ష వరకు వ్యయం చేస్తున్నారు. దీంతో అనుకున్న ప్రగతి ఉండడం లేదని సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. దీన్ని ఇంకా జిల్లాలో అమలు చేయడంలో కాస్త తాత్సారం జరుగుతోంది. మార్కెట్ కమిటీల నుంచి నిధులు ఏడాదికోదూడ పథకానికి కేటాయించినా ప్రక్రియ ప్రారంభం కాలేదు. ప్రారంభమయితే పాల ఉత్పత్తి గణనీయంగా మెరుగుపడుతుందని ఆలోచన. అంతేకాదు కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు ఆలోచనతో సత్ఫలితాలు కూడా వచ్చే వీలుంది

..ఏడాదికో దూడ ..పైలెట్ ప్రాజెక్టుగా అమలు :

కేంద్రమంత్రి సూచనతో జిల్లాలో ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా అధికారులు తీసుకున్నారు. జిల్లాలోని తొమ్మిది మార్కెట్ కమిటీలు పశువైద్యం పేరుతో ఏడాదికి రూ.9 లక్షలు ఖర్చు చేస్తున్నాయి. ఈ నిధులు 'ఏడాదికో దూడ' కార్యక్రమానికి ఖర్చు చేయాలని సూచించారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ఇలా ఉంది. కమిటీల పరిధిలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంచుకోవాలి. ఆయా గ్రామంలో ఉన్న పాడి ఆవులు, గేదెలు ఒకే దఫా ఈతకు వచ్చే విధంగా (మిగతా 6వ పేజీలో)



అధికారుల అండ.. రాజకీయ దండ..

భూముల సర్వేశాఖపై మొదటి నుంచి ఆరోపణలే..! గణేశ్వరరావు అరెస్ట్‌తో కలకలం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే



భూముల సర్వేశాఖ కార్యాలయం

విశాఖ భూ కుంభకోణంలో జిల్లా భూముల సర్వేశాఖ చర్చనీయాంశంగా మారింది. జిల్లాకు చెందిన ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి గణేశ్వరరావుకు కుంభకోణంలో పాత్ర ఉండటంతో సిట్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గణేశ్వరావు అరెస్టుతో మిగిలిన కొందరు అధికారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల అండదండలతోనే గణేశ్వరరావు భూ అక్రమాలకు పాల్పడ్డారని ఉద్యోగ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గతంలో ఆయన విధి నిర్వహణలోనూ తన వెనుక పెద్దవారున్నట్లు.. తనను ఎవరేమీ చేయలేరంటూ బాహాటంగా చెప్పేవారంటారు. అవినీతి నిరోధకశాఖ నిర్వహించిన దాడుల్లో గతంలో పార్వతీపురం, జామి, గంట్యాడ, విజయనగరంలలో అప్పటి సర్వేయర్లపై కేసులు నమోదు చేసింది.

చెరగని 'ముద్ర': శాఖలో ఇటీవల జరిగిన బదిలీల వ్యవహారంలోను ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. డీడీ స్థాయిలో బదిలీలు (మిగతా 6వ పేజీలో)



ఈనాడు, గజపతినగరం: 8008709758

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నేడు విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులను బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు స్వీకరించనున్నట్టు ఈపీడీసీఎల్ పర్యవేక్షణ ఇంజినీరు ఎన్.గంగాధర్ తెలిపారు. ఫిర్యాదులను విజయనగరం పట్టణంలోని దాసన్నపేట ఎస్ఈ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

25th ANNIVERSARY CELEBRATIONS



శ్రీ కేదారశెట్టి సీతారామమూర్తి(రాంపండు)
34 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ విజయనగరం
శ్రీమతి వెంకటరత్నం(రాణి) దంపతులు

అందరికీ మిత్రులు, ఆజాత శత్రువు మనసున్న మంచి మనిషి ప్రజల మనిషి మీలాంటి వారు మాకు మిత్రులు కావటం మా అదృష్టం మీరు ఇలాంటి వసంతాలు ఎన్నో చేసుకోవాలని ఇంకా ఉన్నత పదవులు అలంకరించి అందరి మన్ననలు పొందాలని సదా ఆ భగవంతుని కోరుతూ... మీ మిత్రులు



జి. నారాయణరావు ✆94401 94008
పి.సత్తిబాబు ✆98497 12357

AKSHAYA NIDHI HEIGHTS



SAI RATNA CONSTRUCTIONS
Door No. 25-5-29, Dasannapeta, Backside of E.Seva, Near Raithu Bazar, VIZIANAGARAM.

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు



ఆం॥ప్ర॥ రాష్ట్రమంత్రి వర్యులు గౌ॥ శ్రీ గంటా శ్రీనివాసరావు గారి చేతులు మీదుగా అవార్డు స్వీకరిస్తున్న శ్రీ పి. శ్రావణ్‌కుమార్ గారు EDM, KRRC విజయనగరం

విధి నిర్వహణలో విశిష్టసేవలను గుర్తించి స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆం॥ ప్ర॥ రాష్ట్రమంత్రి వర్యులు గౌ॥ శ్రీ గంటా శ్రీనివాసరావు గారి చేతులు మీదుగా ఉత్తమ అధికారి అవార్డు స్వీకరిస్తున్న మీకు మా హార్దిక శుభాకాంక్షలు.

మీ సేవ
పార్వతీపురం డివిజన్ "మీ సేవ" నిర్వాహకుల సంక్షేమ సంఘం
పార్వతీపురం డివిజన్

ఉత్తమాధికారికి హృదయపూర్వక శుభాకాంక్షలు





శ్రీ K. రామారావు
Deputy Range Officer, అటవీశాఖ, విజయనగరం

విధి నిర్వహణలో విశిష్టమైన సేవలందించి అటవీశాఖ, సంరక్షణలో బాధ్యతయుతమైన సేవలందించి అధికారుల సిబ్బంది మన్ననలు పొందుతూ 71వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా గౌ॥ శ్రీ గంటా శ్రీనివాసరావు ఆం॥ప్ర॥ విద్యాశాఖమాత్యులు గారి చేతుల మీదుగా ఉత్తమాధికారిగా ప్రశంసాపత్రం స్వీకరించిన శ్రీ K. రామారావు Deputy Range Officer గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ...

అధికారులు మరియు సిబ్బంది
అటవీశాఖ, విజయనగరం

వివాహ 25 వార్షికోత్సవ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ కేదారిశెట్టి సీతారామమూర్తి (రాంపండు)
34వ వార్డు కౌన్సిలర్, విజయనగరం మున్సిపాలిటీ
శ్రీమతి వెంకటరత్నం (రాణి) దంపతులు

మిత్రులు, శ్రేయోభిలాషులు అందరి మంచికోరే మంచి మనిషి శ్రీమతి & శ్రీ రాంపండు-రాణి దంపతులు దాంపత్య జీవితం 25 వసంతాలు దిగ్విజయంగా పూర్తిచేసుకొని సిల్వర్ జూబ్లి వేడుకలు జరుపుకొంటున్న శుభవేళ ఆ దంపతులకు శుభాకాంక్షలు తెల్పుతూ వారికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లూ సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ... మీ

SRINIVASA REXINA CENTER
Bondada Street, Vizianagaram,
9440871630, 9030176977
SRINIVASA FURNITURE
9440871630
Perlavari Street, Near SKP Temple, Vizianagaram
మేనేజింగ్ పార్టనర్స్: P. రామచంద్రరావు, కంచర్ల గౌరీశంకర్, P. నాగబాబు

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు



విధి నిర్వహణలో విశిష్ట సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ITDA PO గారి చేతుల మీదుగా ఉత్తమ తహశీల్దార్ అవార్డు అందుకున్న మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెల్పుతూ... భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు పొందాలని కోరుకుంటూ...

గౌ॥ శ్రీ ITDA PO లక్ష్మీశ గారి చేతుల మీదుగా ఉత్తమ తహశీల్దార్ అవార్డు అందుకుంటున్న
శ్రీ K.V. రామారావుగారు
తహశీల్దార్ - మక్కువ

ఉప తహశీల్దార్ & కార్యాలయ సిబ్బంది,
VROలు, VRAలు
మక్కువ మండల చౌకడిపో డీలర్ల అధ్యక్షులు & డీలర్లు

చోడవరపు రామకృష్ణారావు : అధ్యక్షులు: పార్వతీపురం డివిజన్ "మీసేవ" నిర్వాహకుల సంఘం

వివాహ 25వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మీ దాంపత్య జీవితము దిగ్విజయంగా 25 వసంతాలు సిల్వర్ జూబ్లి వేడుక జరుపుకుంటున్న మా శ్రేయోభిలాషులు శ్రీమతి & శ్రీ రాంపండు - రాణిగార్లకు మా శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ కేదారిశెట్టి సీతారామమూర్తి
(రాంపండు)
34వ వార్డు కౌన్సిలర్, VZM
శ్రీమతి వెంకటరత్నం (రాణి)



చిన్నమ్మలు లైట్‌వెయిట్ బ్రిక్ ఇండస్ట్రీ
ప్రో॥ విసినిగిరి అప్పలరాజు, నెల్లిమర్ల
9885228832, 9494421316

25 వివాహ సిల్వర్ జూబ్లి శుభాకాంక్షలు



మీ దాంపత్య జీవితము దిగ్విజయంగా 25 వసంతాలు పూర్తిచేసుకున్న మీ పుణ్యదంపతులకు 25వ వసంతాల సిల్వర్ జూబ్లి శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ కేదారిశెట్టి సీతారామమూర్తి
(రాంపండు)
34వ వార్డు కౌన్సిలర్, VZM
శ్రీమతి వెంకటరత్నం (రాణి)

మైటీస్టార్ ఎలక్ట్రికల్స్
ప్లంబింగ్ & శానిటరీ
చిన్నవీధి, విజయనగరం
సెల్ : 93947 89288

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు



శ్రీ GSN వర్మ, ADE (Technical)
RECS, చీపురుపల్లి

విధి నిర్వహణలో విశిష్టమైన సేవలందించినందుకు గాను స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావుగారి చేతుల మీదుగా ఉత్తమ అధికారి ప్రశంసాపత్రాన్ని స్వీకరించిన శుభసందర్భంగా వారికి ఇవియే మా హార్ధిక శుభాకాంక్షలు

గౌ॥ ఛైర్మన్ శ్రీ దన్నాన రామచంద్రుడు
మరియు పాలకవర్గ సభ్యులు
P. రమేష్, MD, RECS
RECS EMPLOYEES & WORKMEN ASSOCIATION, చీపురుపల్లి

వివాహ 25వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మీ దాంపత్య జీవితం దిగ్విజయంగా 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెల్పుతూ. మీరు నిండు నూరేళ్లూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... మీ

శ్రీమతి & శ్రీ కేదారిశెట్టి సీతారామమూర్తి
(రాంపండు)
34వ వార్డు కౌన్సిలర్, VZM
శ్రీమతి వెంకటరత్నం (రాణి)




బంగారు కనస్ట్రక్షన్స్
ప్రో॥ బండారు ఆనందబాబు
YSRCP జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విజయనగర్ధం Cell: 9959977466

వివాహ 25వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మీ దాంపత్య జీవితం దిగ్విజయంగా 25 వసంతాలు పూర్తిచేసుకున్న శుభసందర్భముగా శుభాకాంక్షలు తెల్పుతూ మీరు నిండునూరేళ్లూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... మీ

శ్రీమతి & శ్రీ కేదారిశెట్టి సీతారామమూర్తి
(రాంపండు)
34వ వార్డు కౌన్సిలర్, VZM
శ్రీమతి వెంకటరత్నం (రాణి)



నంభూరి రాజేష్ (బుజ్జి)
శ్రీ బాలాజి లారీ సర్వీస్, శ్రీ బాలాజి JCB సర్వీస్
శ్రీ బాలాజి కనస్ట్రక్షన్స్ విజయనగరం
9963132222, 9491982222

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు



శ్రీ మిర్తిపాటి మహేశ్వరరావు
PC-1599, II Town PS, VZM

పోలీస్ సేవలో విశిష్టమైన సేవలందించినందుకుగాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా ఉత్తమ అధికారి ప్రశంసా ప్రతాన్ని స్వీకరించిన శుభసందర్భంగా వారికి మా శుభాకాంక్షలు.

భార్య: గోమతి, కుమారులు: రాహుల్, విశాల్
తండ్రి : సీతారాములు, తల్లి: సీతమ్మ
అన్నదమ్ములు మరియు కుటుంబ సభ్యులు

II టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది. విజయనగరం

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు



శ్రీ డి. పెంటయ్య గారు
తహశీల్దార్, డెంకాడ మండలం

విధినిర్వహణలో విశిష్టమైన సేవలందించినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు గారి చేతులమీదుగా ఉత్తమ అధికారి ప్రశంసాపత్రాన్ని స్వీకరించిన శుభసందర్భంగా వారికివియే మా హార్ధిక శుభాకాంక్షలు.

తహశీల్దారువారి కార్యాలయ సిబ్బంది
గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం
చౌకదుకాణందారుల సంఘం మరియు వి.ఆర్.ఎ.లు
డెంకాడ మండలం

25 Years
వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మా ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, ఎదిగే కొలది ఒదిగే దాతృత్వం కలిగిన మీకు హృదయపూర్వక వివాహ 25వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ... నిండునూరేళ్లూ ఆయురారోగ్య సుఖసంతోషాలు భగవంతుడు మీకు ప్రసాదించాలని కోరుకుంటున్నాము.

శ్రీమతి & శ్రీ కేదారిశెట్టి సీతారామమూర్తి - వెంకటరత్నం
(రాంపండు) (రాణి)

కట్టమూరి గన్ని & బ్రదర్స్
P.W. మార్కెట్ , విజయనగరం

లక్ష్యాలకు దూరం



జూలై నెలాఖరులో ఇబ్బడి ముబ్బడిగా రిజిస్ట్రేషన్లు జరిగినా చేరుకోని పరిస్థితి

ఒక్క బొబ్బిలి లోనే 107.74 శాతం సాధన

2017-18 ఏడాది సాధించాల్సింది రూ.203 కోట్లు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో భూముల మార్కెట్ విలువ పెంపుదల నేపథ్యంలో జులై ఆఖరులో జోరుగా రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికి ఆ నెల లక్ష్యాలను చేరుకోలేదు. జులై నెల లక్ష్యం రూ.21.40 కోట్లకు రూ.17.05 కోట్లు వచ్చింది. ఈ నెలలో బొబ్బిలి 122.10 శాతం, కొత్తవలస 105.61 శాతం, పార్వతీపురం 100.42 శాతం లక్ష్యాలను చేరుకున్నాయి. ఈ నెలాఖరు నాటికి రూ.68.28 కోట్లకు గానూ రూ.55.28 కోట్లు వచ్చింది. జులై నాటికి ఒక్క బొబ్బిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఒక్కటే 107.74 శాతం లక్ష్యాలను సాధించింది. ప్రభుత్వం 2017-18 ఆర్థిక ఏడాది లక్ష్యం రూ.203 కోట్లు ఇచ్చింది. ఈ లక్ష్య సాధనకు రిజిస్ట్రేషన్ శాఖ కసరత్తు చేయాల్సి ఉంది. గతేడాది నవంబరు నెలలో పెద్ద నోట్లు రద్దు తర్వాత రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయంపై పెద్ద ప్రభావమే పడింది. సాధారణంగా ఈ శాఖలో పుస్తక విలువ(మార్కెట్ ధర) మేరకు క్రయ, విక్రయాలు జరగవు. బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధరలు ఉంటాయి. రిజిస్ట్రేషన్ సమయంలో మార్కెట్ ధర మేరకు స్టాంపు డ్యూటీ చెల్లింపు చేస్తారు. వాస్తవానికి బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు క్రయ, విక్రయాలు జరిపినా ఆ మేరకు లెక్కలు ఉండవు. ఇదే నల్లధనంగా రూపాంతరం చెందుతుందనేది ఈ శాఖలో బహిరంగ రహస్యంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను పెంపుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒక సారి, పట్టణ ప్రాంతాల్లో ఏడాదికి ఒక పర్యాయం పెంపుదల చేస్తుంది. పెంచిన విలువలు ఆగస్టు ఒకటి నుంచి అమల్లోకి వచ్చింది. జిల్లా విషయానికి వస్తే జిల్లా సంయుక్త కలెక్టరు ఛైర్మన్‌గా ఉన్న కమిటీ వుడా పరిధిలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో రెండు నుంచి 10 శాతం ధరలు పెంపుదల చేసింది. ఆర్డీఓలు ఛైర్మన్‌లుగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒక పర్యాయం పెంపుదల చేసే ధరను ఐదు నుంచి ప్రభుత్వ నిబంధన మేరకు 25 శాతం మించకుండా పెంపుదల చేసినట్టు అధికారులు ప్రకటించారు. అయితే బహిరంగ మార్కెట్‌లో విపరీత వ్యత్యాసం ఉండటం వల్ల రిజిస్ట్రేషన్ శాఖుకు ధరల పెంపుదల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదనే అభిప్రాయం ఆ శాఖాధికారుల నుంచి వ్యక్తం అవుతుంది. అయితే ప్రభుత్వ పరంగా ఒకే పర్యాయం పెద్ద ఎత్తున పెంపుదల చేయడం కుదరని పనిగా పేర్కొంటున్నారు. జిల్లాలో పెంచిన మార్కెట్ విలువల వల్ల రూ.10 కోట్ల వరకు అదనంగా ఆదాయం వచ్చే పరిస్థితి ఉందని అంచనా. లక్ష్యం భారీగా ఉన్న నేపథ్యంలో రిజిస్ట్రేషన్ల సమయంలో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే చర్యలను అధికారులు తనిఖీల ద్వారా పర్యవేక్షణ చేయాల్సి ఉంది. మార్కెట్ విలువలను ఎకరాలు, గజాల రూపంగా పరిగణలోనికి తీసుకునే అంశాలు, నిర్మాణాల విషయంలో నిశిత పరిశీలన చేయాల్సి ఉంది.

13 కార్యాలయాల వారీగా జూలై నాటికి ఆదాయం

పేరు	జూలై లక్ష్యం (రూ.కోట్లలో)	వచ్చింది (రూ.కోట్లలో)
భోగాపురం	10.13	6.07
బొబ్బిలి	4.89	5.26
చీపురుపల్లి	2.38	1.81
గజపతినగరం	3.61	2.63
కొత్తవలస	7.89	7.15
కురుపాం	0.64	0.50
నెల్లిమర్ల	2.05	1.57
పార్వతీపురం	3.57	3.45
ఎస్.కోట	2.81	2.19
సాలూరు	2.69	2.09
తెర్లాం	1.11	0.86
విజయనగరం (ఓబీ)	17.12	12.87
విజయనగరం (పశ్చిమం)	9.38	8.82

లక్ష్య సాధనకు కృషి



రిజిస్ట్రేషన్ శాఖ లక్ష్య సాధనకు అన్ని విధాలుగా కృషిచేస్తాం. పోస్టు, ప్రీ వెరిఫికేషన్లు చేస్తాం. అవకతవకలు జరగకుండా చూస్తాం. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తాం. పాత బకాయిలు ఉంటే వాటిని వసూళ్లు చేస్తాం. ప్రభుత్వం మార్కెట్ విలువ సవరించడం ద్వారా రూ.10 కోట్లు వరకు అదనంగా ఆదాయం వస్తుందని అంచన. 2017-18 ఏడాదికి రూ. 203 కోట్లు లక్ష్యం విధించింది.

- ఎం.శ్రీనివాసమూర్తి, జిల్లా రిజిస్ట్రార్

తాటిచెట్టు కాపాడింది.. 15 మందిని!

గోతిలోకి ఒరిగిన పాఠశాల బస్సు

చెట్టు అడ్డురావడంతో తప్పిన ప్రమాదం

ఏడుగురు విద్యార్థులకు గాయాలు



అప్పన్నపేట వద్ద ఒరిగిన పాఠశాల బస్సు



సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న బమ్మిడి రేణుక

భోగాపురం(పూసపాటి రేగ), న్యూస్‌టుడే: భోగాపురం మండలం అప్పన్నపేట వద్ద గోతిలోకి ఒరిగిపోయిన బస్సును ప్రమాదానికి గురవ్వకుండా తాటిచెట్టు అడ్డుకుంది. పక్కనున్న తాటిచెట్టు అడ్డు రావడం వల్ల 15 మంది చిన్నారులు ప్రాణాలకు హాని తప్పింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. భోగాపురంలోని చంద్ర విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ముగించుకుని బస్సులో తిరిగి ఇళ్లకు వెళ్తుండగా అప్పన్నపేట సమీపంలో గోతిలో పడిపోయింది. ఆ బస్సుకు తాటి చెట్టు అడ్డడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ ఘటనలో ఏడుగురు చిన్నారులకు స్వల్పగాయాలయ్యాయి. చంద్ర విద్యానికేతన్ విద్యా సంస్థకు చెందిన బస్సు 15 మంది విద్యార్థులను కొయ్యపేట తీసుకువెళ్తోంది. అందులో ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఇదే బస్సును వారి ఇళ్లకు చేరేందుకు ఎక్కారు. అయితే బస్సు అప్పన్నపేటకు చేరుకునే సరికి ఎదురుగా ద్విచక్ర వాహనం వస్తుండడంతో దాన్ని తప్పించబోయి రహదారి పక్కనున్న గోతిలోకి ఒరిగిపోయింది. పక్కనున్న తాటిచెట్టు బస్సుకు అడ్డంగా ఉండిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో బస్సులోని ఏడుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిలో చంద్ర విద్యానికేతన్‌కు చెందిన బైరెడ్డి రాంబాబు, బమ్మిడి రేణుక, కొయ్యి సాగర్, సాయిశేఖర్, స్వాతి ఉండగా, ఆదర్శ పాఠశాలలో చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందినవారు కాగితాల దుర్గాప్రసాద్, దుక్క వాసు, దుర్గాప్రసాద్ ఉన్నారు. ఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ పరారయ్యాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐలు తారకేశ్వరరావు, మహేష్ ఘటనా స్థలానికి చేరుకుని పోలీసు వాహనంలో గాయాలైన వారిని సుందరపేట సీహెచ్‌ఎన్‌సీకి, మరికొందరిని భోగాపురంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ప్రథమచికిత్స అందించి తిరిగి వారి ఇళ్లకు చేర్చారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ మహేశ్ తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: మెరుగైన వైద్య సేవల దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు ముందుకు వెళ్లడం వల్ల ప్రజల ఆదరణ లభిస్తుందని కేంద్ర ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా కేంద్ర ఆసుపత్రిలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, ఘోషాసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరించారు. రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ డాక్టర్ జి.ఉషశ్రీ , సూపరింటెండెంట్ డాక్టర్ కె.సీతా రామరాజు తదితరులు పాల్గొన్నారు.

భవనంపై నుంచి పడి యువకుడి మృతి

విశాఖపట్నం(కూర్మన్నపాలెం), న్యూస్‌టుడే: కూర్మన్నపాలెంలోని ఓ అపార్టుమెంటు ఐదో అంతస్తు నుంచి జారిపడి యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా వీటీ అగ్రహారానికి చెందిన బొత్స రమేషన్ నాయుడు(28) ముస్తఫ కూడలిలోని విజయ టవర్స్ ఐదో అంతస్తులో స్నేహితులతో నివాసముంటున్నాడు. సోమవారం రాత్రి సినిమాకెళ్లి తిరిగి వచ్చే సమయంలో టిఫిన్ పొట్లం తెచ్చుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో అది తెరిచేసరికి దుర్వాసన రావడంతో పారవేసేందుకు బయటకు వచ్చి, పిట్టగోడ లేకపోవడంతో జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి చిన్నాన్న అప్పలనాయుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్‌డ్: 140; స్కిన్‌లెస్: 150; **వెన్‌కాబ్:** లైవ్: 87; డ్రెస్‌డ్: 122; స్కిన్‌లెస్: 144, **సుగుణ:** లైవ్ 90; డ్రెస్‌డ్: 131; స్కిన్‌లెస్: 153.

పిడుగుపాటుకు ఇద్దరి మృతి...

మరో మహిళకు తీవ్రగాయాలు




తీవ్ర గాయాలపాలై ఆపస్మారక స్తితిలో ఉన్న అమ్మాయిలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు,

లక్కవరపుకోట/ కొత్తవలస, న్యూస్‌టుడే: జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం పిడుగులు పడిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా.. మరో మహిళ తీవ్రంగా గాయపడింది. ఎల్.కోట మండలంలోని కళ్లేపల్లి పంచాయతీ శివారు గ్రామం పూడివానిపాలెంలో పిడుగుపాటుకు ఒకరు మృతి చెందగా.. మరో మహిళ అపస్మారక స్థితిలో వెళ్లింది. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం.. పూడివానిపాలేనికి చెందిన దంపతులు కిల్లి అప్పల్ల(52), అమ్మాయిలు మంగళవారం పొలంలో వరినారు తీయడానికి వెళ్లారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆకాశం మబ్బులు పట్టి పెద్ద శబ్దాలతో పిడుగులు పడ్డాయి. పొలంలో ఉన్న భార్యభర్తలిద్దరు పిడుగుపాటుకు గురయ్యారు. అప్పల్ల అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. అతని భార్య అమ్మాయిలు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. చుట్టుపక్కల ఉన్నవారు పరుగున వచ్చి ఇద్దరినీ గట్టుపైకి తీసుకువచ్చి సపర్యలు చేశారు. అప్పటికే అప్పల్ల మృతి చెందినట్లు గుర్తించారు. భార్యాభర్తలిద్దరినీ ఆటోలో సంతపేట కూడలి వరకు తీసుకొచ్చారు. అక్కడ నుంచి 108 వాహనంలో ఎస్.కోట ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ అమ్మాయిలు చికిత్స పొందుతోంది. అప్పల్ల మృతదేహాన్ని శవపరీక్ష గదికి తరలించారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విజయనగరం నుంచి ఆసుపత్రికి చేరుకున్నారు. అప్పల్ల మృతదేహాన్ని పరిశీలించారు. ఆపస్మారక స్థితిలో ఉన్న అమ్మాయిలును మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త కేబీఏ రామ్‌ప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు ఆసుపత్రికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. చంద్రన్నబీమా కింద తక్షణ సాయం రూ. 5వేలు అందించారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తనవంతు సాయంగా రూ.7వేలు అందజేశారు. పిడుగుపాటుకు గురైన దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. డిగ్రీ పూర్తి చేసిన కుమార్తె సుబ్బలక్ష్మికి వివాహ సంబంధాలు చూస్తున్నారు. కుమారుడు రామకృష్ణ డిప్లమా కోర్సు చేశారు. అప్పల్ల ఆకస్మిక మృతితో కుటుంబీకుల ఆవేదన వర్ణనాతీతంగా ఉంది. వారిని ఓదార్చడం ఎవరితరమూ కావడం లేదు.

దత్తిలో మహిళ మృతి

కొత్తవలస మండలం అప్పన్నపాలెం పంచాయతీ దత్తి గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగుపడి పెదిరెడ్ల అప్పలనరసమ్మ(57) మృతిచెందింది. గ్రామ సమీపంలో పాడిగేదెలను మేపడానికి తోలుకు వెళ్లిన ఈమె పిడుగుపాటుకు గురైంది. పొద్దుపోయాక పశువులు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా పొలంలో ఆమె మృతి చెంది ఉంది. పిడుగుపాటుకు ఆమె మృతి చెందినట్లు అప్పన్నపాలేనికికి చెందిన తెలుగురైతు జిల్లా అధ్యక్షులు తిక్కాన చినదేముడు, కొత్తవలస పట్టణ తెదేపా అధ్యక్షులు కొరుపోలు అప్పారావు తెలిపారు. ఈ మేరకు వీఆర్వో, తహసీల్దారుకు వారు సమాచారం అందించారు.



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

శృంగవరపుకోట

జాతీయ పతాకానికి గౌరవ వందనం

ముసిడిపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: దేశానికి మనం ఏమి చేశామనే ఆలోచన కలిగి ఉండాలని తాటిపూడి బాలికల గురుకుల ప్రిన్సిపల్ పి.కనోజ్ అన్నారు. దేశ విదేశాల్లో జాతి ఖ్యాతిని ఇనుమడించేలా విద్యార్థి దశ నుంచే దేశభక్తి అలవరచుకోవాలన్నారు. మంగళవారం గురుకులంలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో కళాశాల బాలికలు కవాతు నిర్వహిస్తూ గౌరవ వందనం చేశారు.



తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

వాడవాడలా స్వాతంత్ర్యదిన వేడుకలు

గగనవీధుల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు



మండల పరిషత్తు కార్యాలయంలో జెండా ఎగురు వేస్తున్న ఎంపీపీ వెంకన్న



నవోదయ విద్యాలయంలో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపల్ అంజయ్య తదితరులు



తాడిపూడి గురుకులంలో జెండా వందనం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు



జామి తహసీల్దారు కార్యాలయంలో జెండా ఎగువేస్తున్న ఎంపీపీ అప్పయ్యమ్మ



కొత్తవలస అగ్నిమాపక కేంద్రంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అగ్నిమాక దళం



అడ్డతీగలో పతాకావిష్కరణలో జడ్పీటీసీ సభ్యురాలు రామలక్ష్మి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: 71వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం ఎస్.కోట నియోజకవర్గంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్.కోట పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి జెండా ఎగురువేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం లభించిందని, ఆ త్యాగధనులను నేటి తరం గుర్తుంచుకోవాలన్నారు. అంతకుముందు ఎన్‌సీసీ క్యాడెట్లు, పోలీసుల గౌరవ వందనాన్ని ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ఇద్దరు సీనియర్ సిటిజన్లను సన్మానించారు. తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీపీ వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు రామలక్ష్మి, సర్పంచి అంబటి లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు రమణాజీ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి వెంకన్న జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రమణాజీ, జడ్పీటీసీ సభ్యురాలు రామలక్ష్మి, ఎంపీడీవో జె.మన్మధరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు. మండలంలో ఉత్తమ సేవలందించిన నలుగురు కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. స్థానిక కోర్టులో మెజిస్ట్రేట్ డి.విజయ్‌గౌతమ్ జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. పట్టణంలో కేంబ్రిడ్జి పాఠశాలకు చెందిన 500మంది విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ బండారు రమణమూర్తి, పోలీసు స్టేషనులో ఎస్ఐ మారూఫ్‌లు జెండా ఎగురవేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు రామలక్ష్మి, బాలికోన్నత పాఠశాలలో ఎంపీపీ వెంకన్న, సామాజికాసుపత్రిలో ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ కనిశెట్టి ఈశ్వర్రావు, శ్రీవివేకానంద విద్యాసంస్థలో కరస్పాండెంటు సీహెచ్.ఆర్.కె.ప్రసాద్, పుణ్యగిరి విద్యాసంస్థలో కరస్పాండెంటు లగుడు సత్యనారాయణ, చైతన్య కళాశాలలో కరస్పాండెంటు రెడ్డి వెంకన్న, కేంబ్రిడ్జి పాఠశాలలో డైరక్టరు రఘురాజు, సర్వేపల్లి విద్యానికేతన్‌లో కరస్పాండెంటు సీహెచ్.సన్యాసిరావు, అమర్ కౌముది పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రదీప్, రవీంద్రభారతి పాఠశాలలలో స్థానిక వైద్యులు ఎస్.వి.సత్యశేఖర్ జాతీయ జెండా ఎగురవేశారు.

కిల్తంపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంబలోని కిల్తంపాలెం జవహార్ నవోదయ విద్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానాచార్యులు అంజయ్య, ఉప ప్రధానాచార్యిని ఎం.సత్యవతి తదితరులు మాట్లాడుతూ అమర వీరుల త్యాగఫలమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ విద్యాలయంలో చదువుతున్న హర్యానా విద్యార్థులు తెలుగులో దేశభక్తి గీతాలు ఆలపించి ప్రశంసలు అందుకున్నారు.



కోర్టు ఆవరణలో జాతీయ పతాకం ఎగురవేస్తున్న మెజిస్ట్రేట్ విజయ్‌గౌతమ్

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అడ్డతీగ గ్రామంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. వీరనారాయణం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్పంచి వై.రాణి బహుమతులు అందజేశారు. ధర్మవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడాపోటీ విజేతలకు సర్పంచి గొర్లె దేముడు, ప్రధానోపాధ్యాయిని బి.లక్ష్మి బహుమతులు పంపిణీ చేశారు.

వేపాడ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేపాడు మండల కేంద్రంలో తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని పంచాయతీల్లో పాఠశాలల వద్ద సర్పంచులు జెండాలు ఎగురవేసి వందనం చేశారు. ఈ వేడుకల్లో తహసీల్దారు వి.పద్మావతి, ఎంపీడీవో వి.లక్ష్మి, మండల సర్వేయరు ప్రకాశరావు, పంచాయతీ విస్తరణాధికారి ధర్మారావు, వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి పి.ప్రదీప జాతీయ జెండాను ఎగురవేశారు.



జిందాల్ పరిశ్రమలో జెండా పండుగ వేడుక

ఇక్కడ నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో కొవ్వూరు సబ్‌జడ్జి వి.ఎస్.ఎస్.శ్రీనివాసశర్మ, ఏజీపీ గొడుగుల మహేంద్ర, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో పి.నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఇన్‌ఛార్జి ఎంపీపీ రాజన్న, జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి గొరపల్లి అలేఖ్య, పోలీసు స్టేషన్‌లో సీఐ లలిత, వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడీఏ కె.మహరాజన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కె.మల్లేశ్వరరావు, అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అధికారి జి.తాతారావు జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. కొత్తవలస కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు, సర్పంచి పాల్గొన్నారు. రవీంద్ర భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సీఐ లలిత, ఎస్ఐ ప్రశాంతకుమారి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ డీఏవీ రమణమూర్తి, కరస్పాండెంట్ శర్మ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. అప్పన్నపాలెంలోని జిందాల్ భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ నాగరాజేశ్వరి ఆధ్వర్యంలో పాఠశాల కార్యదర్శి దినేష్‌శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



నవభారత నిర్మాణ ప్రతజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిదులు, అధికారులు

స్వాతంత్ర్య ఫలాలను అందిపుచ్చుకోవాలి: ఎమ్మెల్యే

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట తహసీల్దారు కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నవభారత నిర్మాణ ప్రతిజ్ఞ చేశారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ రమణమూర్తి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, తహసీల్దారు జె.రాములమ్మ, ఎంపీడీవో జీవీ రమణమ్మ, ఎంఈవో కూర్మారావు, ఈవోపీఆర్డీ శేషగిరిరావు, కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రవీంద్ర భారతి విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సీఐ లలిత

ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు

అలమండ(జామి), న్యూస్‌టుడే: మండలంలోని అలమండ గ్రామంలో ఉన్న బాపూ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలను జడీప మాజీ అధ్యక్షుడు లగుడు సింహాద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేడెట్లు ప్రదర్శించిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థిని కడుపు మీదుగా మోటారు సైకిల్ పోనీయడం, విద్యార్థులు పిరమిడ్ విన్యాసంతో జెండాకు వందనం చేయడం తదితర ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టరు లగుడు రామకృష్ణ, గ్రామ సర్పంచి లగుడు వెంకటరావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని కడుపు మీదుగా మోటారు సైకిలు పోనిచ్చే విన్యాసం

ఈనాడు దినపత్రిక, అన్నదాత కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 35379 98495 50177 80083 46590
ఈనాడు దినపత్రికలో (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి 8008597607 8008226523
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతి రోజూ ఉదయం 9 గం. నుంచి సా॥ 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

శృంగవరపుకోట

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

పట్టణంలో సినిమాలు

ఎస్.కోటలో.. శ్రీనివాస: నేనే రాజు నేనే మంత్రి వెంకటేశ్వర: జయ జానకి నాయక **కొత్తవలసలో..** శ్రీజయా(ఏసీ డీటీఎస్): నేనే రాజు నేనే మంత్రి, శ్రీలక్ష్మీనరసింహ(ఏసీ డీటీఎస్): జయ జానకి నాయక, **రాజా** సినీమాక్స్(ఏసీ డీటీఎస్): లై

షష్టిపూర్తి శుభాకాంక్షలు

మీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు

షష్టిపూర్తి

సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా?

తక్కువ ధరలో ప్రకటనల కోసం

ఈనాడు ఏజెంట్‌ను

సంప్రదించండి లేదా వివరాల కోసం ఈ నెంబర్‌కి ఫోన్ చేయండి



Cell: 8008226523

55 మందికి కంటి పరీక్షలు

గోల్డ్‌స్టార్ కూడలి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే :మండలంలోని గోల్డ్‌స్టార్ కూడలిలో ఉన్న పాల్‌మెమోరియల్ సొసైటీలో మంగళవారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ పర్యవేక్షణలో విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నేత్ర వైద్యనిపుణురాలు నళిని 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 25 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు..శిబిరాన్ని ఎల్.కోట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కొట్యాడ ఈశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమ సమన్వయకర్త జోగారావు, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు డానియేల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అభినందన మాల



విజయనగరంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి జిల్లాస్థాయిలో ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలను ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన అధికారులు, ఉద్యోగులు అందుకున్నారు.



జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న డి.శివరామకృష్ణ (జనవనరుల శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజినీరు), ఎన్‌డీ కిశోర్ (జూనియర్ సహాయకులు తహసీల్దార్ కార్యాలయం, ఎస్.కోట), జె.మున్నిషా(గ్రామ రెవెన్యూ అధికారి, కొత్తవలస), పి.మౌనిక(ఎంపీఈవో, వీలుపర్తి, వేపాడ), కె..రామకృష్ణ (వెలుగు సీసీ, ఎస్.కోట), ఎం.వెంకటరావు (అబ్కారీ ఇన్‌స్పెక్టర్, కొత్తవలస), వై.సురేష్‌కుమార్ (ఏపీఈపీడీసీఎల్ ఏఈ), బి.ఈశ్వరరావు (పౌర సరఫరాల గ్రేడ్-2 సహాయకులు) (ఎడమ నుంచి కుడి) – న్యూస్‌టుడే, విజయనగరం

పాఠశాలలో కళావేదిక ప్రారంభం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమావేశాలు, సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా పంచాయతీ సాధారణ నిధులు రూ.3లక్షలతో నిర్మించిన కళావేదికను గ్రామ సర్పంచి గొరపల్లి అలేఖ్య మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బొంతల వెంకటరావు, మాజీ ఎంపీపీ గొరపల్లి జయప్రకాష్, పంచాయతీ వార్డు సభ్యులు ద్వారపూడి అర్జునరావు, రామకృష్ణ, కాకర పైడిరాజు, ప్రధానోపాధ్యాయులు బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనులకు సహకారం లేదు'

జామి, న్యూస్‌టుడే: జామి మండలంలోని పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలకు గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు సహకారం అందించడములేదని జడ్పీటీసీ బండారు పెదబాబు ఆరోపించారు. మంగళవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎమ్మెల్యే వెంట తిరిగి అనేక వాగ్దానాలు చేశామని, వాటిని నెరవేర్చడానికి ఏమాత్రం చొరవ తీసుకోవడం లేదన్నారు. గ్రామాల్లో పక్కా-ఇళ్లు, ఫించన్లు తదితర కార్యక్రమాలకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయకపోతే తాను జెడ్పీటీసీ సభ్యునిగా ఉండడం ఎందుని ఆయన అవేదన వ్యక్తం చేశారు.

మహిళా రిజర్వేషను బిల్లు అమోదించాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: రాజకీయాలకతీతంగా మహిళా రిజర్వేషను బిల్లు ఆమోదించాలని కోరుతూ మంగళవారం ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఏపీ మహిళా సమాఖ్య సభ్యులు నిరసన దీక్ష చేపట్టారు. సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీగా వచ్చి గాంధీజి విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్రం వచ్చి 70ఏళ్లు దాటినా సమాజంలో స్త్రీకి స్వేచ్ఛ, సమానత్వం, రక్షణ కరవైందన్నారు. ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మహిళా రిజర్వేషను బిల్లును ఆమోదిస్తామని చెబుతున్నా..అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నాయని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు ఆదిమూలం పార్వతి, వాడపల్లి సుధ, కె.లక్ష్మి, వి.లక్ష్మి, ఎస్.కుమారి, తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నినాదాలు చేస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

ఆకట్టుకున్న పిరమిడ్ విన్యాసాలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: లక్కవరపుకోట ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకల్లో విద్యార్థుల యోగాసనాలు, పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రంగాపురం పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, పుస్తక సామగ్రి దాతలు పంపిణీ చేశారు. ఎల్.కోట ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను దాతలు అందజేశారు. మండల కేంద్రంలో స్టేట్‌బ్యాంకు, గ్రామీణ బ్యాంకు, రక్షితమంచినీటి విభాగం డీఈఈ కార్యాలయం తదితర కార్యాయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు.

జామి మండలంలో.. జామి, న్యూస్‌టుడే: జామి మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు ఆనందరావు అధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో ఎంపీపీ అప్పయ్యమ్మ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోనూ జాతీయ పతాకాన్ని ఆమె ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.ఈశ్వరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి ఇప్పాక వెంకట త్రివేణి జెండా ఎగురవేశారు. జామి పీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామావతారం జెండా ఎగురవేశారు. వైద్యాధికారులు ధనుంజయకుమార్, భాగ్యరేఖ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషనులో ఎస్.ఐ. ఎస్.రాజు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యుడు బండారు పెదబాబు జాతీయ జెండా ఎగురవేశారు.



విద్యార్థుల పిరమిడ్ విన్యాసం

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కొత్తవలస, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తవలస మండలంలోని పలు పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. కంటకాపల్లి శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, గొల్లపేట ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు కొత్తూరు, సాంయ్యపాలెం, కంటకాపల్లి, కొత్తసుంకరపాలెం, పాతసుంకరపాలెం, బలిఘట్టాం, ఎర్రవానిపాలెం, కాటకాపల్లి ప్రాథమిక పాఠశాలల్లో మొత్తం 740 మంది విద్యార్థులకు స్టీల్ గిన్నెలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మిఠాయి ప్యాకెట్లు అందజేశారు. వీటిని ఆయా పాఠశాలల్లో పరిశ్రమ హెచ్‌ఆర్ సీనియర్ ప్రబంధకులు మూర్తి, హెచ్‌ఆర్ అధికారి జి.శంకరరావు, సహాయ అధికారి సంతోష్ పంపిణీ చేశారు. అర్థానపాలెం శ్రీలక్ష్మీ పెంకుల మిల్లు యజమాని విన్నకోట రామమూర్తిశెట్టి పరిసర గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు రాతపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. డాబాలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు స్లేట్ కంచాలు ప్లేట్లు అందజేశారు. కొత్తవలస పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి సుబ్బలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రోత్సాహకాలను అందజేశారు. కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన దొడ్డి రోహిత్, బి.సూర్యకళలకు దివంగత విన్నకోట సాయి వెంకటరమణ జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు, సూర్యఛారిటబుల్ ట్రస్ట్ తరపున ఛైర్మన్ గొరపల్లి రాముచ న్యాయవాది విన్నకోట రాజేష్, ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీకళ నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

జామి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకు మండలంలోని పలు పాఠశాలకు దాతలు, పూర్వపు విద్యార్థులు ఇతోధికంగా వితరణ చేశారు. కుమరాం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు దాతలు సమకూర్చిన ఏకరూప దుస్తులను ప్రదానోపాధ్యాయులు శర్మ పంపిణీ చేశారు. జామి, అలమండ, కుమరాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను దాతలు అందజేశారు. జడ్డేటివలస ప్రాథమికోన్న పాఠశాలలో మంగళవారం సరస్వతీ దేవీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : ఎస్.కోట పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాదరక్షలు పోలీసులుపంపిణీ చేశారు. ఎస్ఐలు అబ్దుల్ మారూఫ్, నరేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ బండారు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలీసులు దత్తత తీసుకున్న పాఠశాలలో 110మంది విద్యార్థులకు రూ.20వేలు విలువ చేసిన పాదరక్షలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన ఇన్వెర్టరు, పంకాలు, దుస్తులు వంటి సమకూర్చుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, సంక్షేమాధికారి సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట(వేపాడ), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వేపాడ జడ్పీ పాఠశాలలో చదివి పదో తరగతి పరీక్షల్లో 9.7 జీపీఏ సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను వల్లంపూడి గ్రామ సీతారామ యువజన సంఘం సభ్యులు అందించారు. జగ్గయ్యపేట ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు ఊరి కోసం స్వచ్ఛం సంస్థ సభ్యుల పాదరక్షలు, జామెట్రీ పెట్టెలు అందించారు. నల్లబిల్లి ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు విశ్రాంత ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు అట్టలు, పలకలు, నోటు పుస్తకాలు, కంపాస్ పెట్టెలు పంపిణీ చేశారు. ఆతవ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచి సిరికి రామలక్ష్మి చేతుల మీదుగా టైలు, బెల్టులు, బూట్లు, అట్టలు, పుస్తకాలు వితరణ చేశారు. పాటూరులో విద్యార్థులకు కె.సత్యం సమకూర్చిన దుస్తులను ఇచ్చారు. సింగరాయి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ పెద్ద ఎన్.అమ్మతల్లి నాయుడు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ చేస్తున్న సీఐ రమణమూర్తి, ఎస్ఐలు

గుడ్ల బరువు, నాణ్యత పరిశీలన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి పంపిణీ చేస్తున్న గుడ్ల నాణ్యతను, బరువుని ఎంఈఓ చలుమూరి కూర్మారావు మంగళవారం పరిశీలించారు. ఎల్.కోట ఉన్నత పాఠశాలకు వాహనంలో వచ్చిన గుడ్లను తనిఖీ చేశారు. గుడ్లతో ట్రేని తూనిక వేసి, సరాసరి 100 గ్రాములు బరువు ఉన్నట్లు గుర్తించారు. వారానికో రకం ముద్రతో నాణ్యమైన గుడ్లు సరఫరా అవుతున్నాయని, దెబ్బతిన్న వాటిని ఎట్టి పరిస్తితిలో తీసుకోకూడదని ఆయన చెప్పారు.

హెచ్ఐవీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే :స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీవనజ్యోతి ఎయిడ్స్ బాధితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఎస్.కోట పట్టణంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరు ఎం.కిరణ్ సాయంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో సామాజిక కార్యకర్త షేక్ నాగూర్ బాషా, ఛైర్మన్ యండవల్లి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

జామి, న్యూస్‌టుడే: మండలంలోని భీమసింగి గ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం సదానందస్వామి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం యువకులు కేరింతల నడుమ ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో గ్రామ వీధులగుండా ఊరేగించారు. ఈ వేడుకల్లో కార్యక్రమంలో వై.ఇ.ఎస్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పోయినవి

కర్రి అప్పలనాయుడు S/o. లేటు లచ్చన్న అను నేను తుమ్మికాపల్లి జం॥ నుండి కొత్తవలస స్టేట్ బ్యాంకు వెళ్లే మార్గమధ్యలో పట్టాదారు పాసు పుస్తకం / టైటిల్ డీడ్ పోయినవి. దయచేసి ఎవరికైనా దొరికినచో క్రింది అడ్రసు / ఫోన్ నెంబరుకు తెలియపర్చగలరు.

కర్రి అప్పలనాయుడు, S/o. లేటు లచ్చన్న
తుమ్మికాపల్లి గేట్, మరియు గ్రామం
కొత్తవలస మండలం
ఫోన్ నెంబరు: 9885690458

అవార్డు గ్రహీతకు హార్దిక శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ గంటా శ్రీనివాసరావు గారు (ఆం॥ప్ర॥ విద్యాశాఖామాత్యులు) చేతుల మీదుగా ఉత్తమ AEEగా ఇరిగేషన్ Dept. ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న D. శివరామకృష్ణగారు

విధి నిర్వహణలో విశిష్టమైన సేవలందించినందుకు గాను స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావుగారి చేతుల మీదుగా ఉత్తమ AEE గా ప్రశంసా పత్రాన్ని స్వీకరించిన D. శివరామకృష్ణ గారికి మా హార్థిక శుభాకాంక్షలు

సిబ్బంది
ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్,
జామి మండలం

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జగన్‌కు దిమ్మదిరిగే విధంగా

నంద్యాల తీర్పునిస్తారు

- మంత్రి గంటా శ్రీనివాసరావు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆయన జడ్పీ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు ప్రతిపక్షనేత జగన్‌కు దిమ్మదిరిగే విధంగా ప్రజలు తీర్పునిస్తారన్నారు. ఓటమి భయంతోనే ప్రతిపక్షనేత నంద్యాలలో మకాం వేసి వీధుల్లో తిరుగుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రిపై సభ్యత, సంస్కారం లేని విధంగా మాట్లాడటం సభ్యసమాజం హర్షించదన్నారు. జగన్ ఇదే వైఖరిని అవలంబిస్తే గతంలో మాదిరిగా ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలోకి వచ్చే పరిస్థితి వస్తుందన్నారు. ఆయన వ్యవహారశైలితో వారిలో అంతర్మథనం ప్రారంభమైందన్నారు. భవిష్యత్తులో ప్రతిపక్షహోదా వచ్చే పరిస్థితి లేదన్నారు.

అధికారుల అండ..

రాజకీయ దండ..

(మొదటిపేజీ తరువాయి) జరుగుతాయని అధికారులు పేర్కొంటున్నారు. బదిలీ అయినవారిని వెనక్కి తీసుకొని పాత ప్రదేశాల్లోనే కొనసాగిస్తున్న సందర్భాలున్నాయి. గజపతినగరం, భోగాపురం సర్వేయర్ల విషయంలో కూడా ఇలా జరిగింది. సర్వేయర్లకు మండలాల కేటాయింపు విషయంలోనూ ఉన్నతస్థాయిలో అధికారుల ముద్ర కనిపిస్తోంది. సస్పెండ్ అయిన వారికి యూనిట్లలో కొనసాగించాలన్న నిబంధన ఉన్నా అమలు కావడం లేదు. కొత్తవలస నుంచి విశాఖకు బదిలీ, శ్రీకాకుళం జిల్లా నుంచి విజయనగరం బదిలీపై వచ్చిన సర్వేయర్లకు స్థానాల కేటాయింపులో నిబంధనలు అమలుకాలేదన్నది శాఖావర్గాలే ఎత్తిచూపుతున్నాయి. సస్పెండ్ అయిన వారిని యూనిట్లకు కేటాయించాల్సిందిపోయి మండలాలకు కేటాయించడం వంటివి చెప్పుకోవచ్చు. జిల్లాలో విజయనగరం నుంచి పార్వతీపురానికి డివిజను బదిలీలు జరగకపోవడం ఆరోపణలకు బలం చేకూర్చుతోంది. రాజకీయ జోక్యం: రాజకీయ జోక్యంతో సర్వేయర్లు కొన్ని ప్రాంతాలు అంటిపెట్టుకొని పనిచేస్తున్న సందర్భాలు గతంలో వెలుగు చూశాయి. బొబ్బిలి, విజయనగరం పురపాలక సంఘాల్లో బదిలీ చేసిన ఓ సర్వేయరును రాజకీయ అండతో కొనసాగించారు. దీనిపై వ్యతిరేకత రావడంతో పురపాలక అధికారులు వెనక్కి పంపించారు. ఇటీవలే డెంకాడ మండలంలో మాజీ సర్పంచి ఒకరు సర్వేయరుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

ప్రారంభమైతే ప్రగతే

(మొదటిపేజీ తరువాయి) పశుసంర్ధకశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇందుకు ఏడాదికి రూ.45 వేలు వరకు ఖర్చవుతుందని అంచనాలు తయారుచేశారు. అంటే ఆయా నిధులతో కమిటీ పరిధిలో ఏడాదికి రెండు నుంచి మూడు గ్రామాల్లో పథకాన్ని అమలు చేసేందుకు వీలుందని భావిస్తున్నారు. ఇలా అన్ని కమిటీల పరిధిలో దీన్ని అమల్లోకి తీసుకువస్తే పాల ఉత్పత్తే గాకుండా మేలు జాతి దూడలు పుడతాయని ఆలోచన చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానం మెరుగైన ఫలితాలు రావడంతో రాష్ట్రంలో విజయనగరం జిల్లాను పైలట్ గా తీసుకున్నారు. ఇక్కడ విజయవంతమైతే అన్ని జిల్లాల్లో అమలు చేసేందుకు యోచన చేస్తున్నారు. ఈ పథకానికి అడుగులు పడాల్సి ఉంది. మార్కెట్ కమిటీల నుంచి తగు నిధులు సంబంధిత ఖాతాలకు వెళ్లాయి. అమలు చేయడమే ఆలస్యం.

అన్నింటా పై చేయి కావాలి

మార్కెట్ కమిటీలు అన్నిటా పై చేయి కావాల్సిన అవసరం ఉంది. జిల్లాలోని తొమ్మిది కమిటీలకు నాలుగు చోట్ల పాలకవర్గాలు ఉన్నాయి. మిగిలిన ఐదు చోట్ల ఇన్‌ఛార్జుల పాలనలో ఉన్నాయి దీంతో కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోతున్నాయి. జిల్లాలో రైతుబంధు పథకం కూడా అంతంత మాత్రంగానే అమలవుతోంది. కమిటీల పరిధిలో 20 శాతం కూడా రుణాలు ఈ పథకం కింద ఇచ్చిన పరిస్థితులు లేవు. ప్రతిఏటా పన్నుల రూపేణా జిల్లాలో రూ.13 కోట్ల వరకు ఆదాయాన్ని కమిటీలు ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. రైతు సౌకర్యాల కల్పనకు నామమాత్ర కేటాయింపులు ఉంటున్నాయి. ఈ ఏడాది పొలాల నుంచి రైతులు పండించిన ఉత్పత్తులు తెచ్చుకునేందుకు అనుబంధ రహదారులు ఏర్పాటుకు కేవలం రూ.45 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈ నిధులు ఏ మూలకు సరిపడని పరిస్థితి. పౌర సరఫరాల నుంచి ఇంకా మార్కెట్ కమిటీలకు రూ.3 కోట్ల నిధులు రావాల్సి ఉంది. సకాలంలో రాక అభివృద్ధిపై ఈ ప్రభావం చూపుతోంది. ఇలా జిల్లాలోని మార్కెట్ కమిటీల పనితీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. అవసరమైన సమయంలోనే సేవలు అందించడం మరచిపోతున్నారు. నిధులు కేటాయింపులు భేషుగ్గా ఉంటున్నా సౌకర్యాల కల్పన అంతంతమాత్రంగానే ఉంటుంది

కొన్ని రోజుల్లోనే అమలు చేస్తాం

కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు సూచనతో పథకం అమలకు నిధులు కేటాయించాం. పశుసంవర్ధక శాఖకు ఈమొత్తాలు పంపించాం. వారి భాగస్వామ్యంతో అమలవుతుంది. ఇది చాలామంచి కార్యక్రమం. మెరుగైన ఫలితాలు వస్తాయి. కొన్నిరోజుల్లోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. రైతుబంధు పథకంపై తగు అవగాహన కల్పిస్తున్నాం. పౌరసరఫరాల నుంచి రావాల్సిన బకాయిల కోసం ఆయా అధికారులతో మాట్లాడుతున్నాం.

- శ్రీనివాసరావు, సహాయక సంచాలకులు, మార్కెటింగు శాఖ

అందరి సహకారంతోనే జిల్లా అభివృద్ధి



పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తు మంత్రి, కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి), అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. పాఠశాలలు, హాస్టళ్లల్లో బయోమెట్రిక్ హాజరు, పింఛను పంపిణీకి బయోమెట్రిక్ విధానం, రేషన్ పంపిణీకి ఈ-పాస్ పద్ధతుల్ని అనుసరించడం ద్వారా ప్రజాధనం వృథాకాకుండా నిరోధించగలుగుతున్నామని వివరించారు. మన రాష్ట్రంలో ఫలితాల్ని చూసి ఇతర రాష్ట్రాలు వాటిని పాటించేందుకు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, వెనుకబడిన జిల్లాగా ముద్రపడిన విజయనగరం జిల్లాని అన్ని రంగాలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణం రూపురేఖలను మార్చి రహదారులు తదితర మౌలిక వసతులు మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రైల్వేశాఖ, జాతీయ రహదారుల సంస్థ సహకారంతో అనేక వంతెనలు సైతం నిర్మిస్తున్నామన్నారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శిల్పారామం నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యిందని చెప్పారు. జిల్లాలో నివసిస్తున్న షెడ్యూల్ కులాల్లో భూమి లేని నిరుపేదలకు ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల విలువజేసే సారవంతమైన, సాగునీటి సౌకర్యం గల భూమిని అందించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఆయా కుటుంబాల్ని వ్యవసాయ కూలీల స్థాయి నుంచి భూయజమానులుగా మార్చి పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి కల్పించే దిశగా కృషి చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు సత్వరం పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నామని, దానికి అంతా సహకరించాలని కోరారు. జిల్లాలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి ప్రసంగం అనంతరం ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన 231 మంది అధికారులకు మంత్రి గంటాశ్రీనివాసరావు ప్రశంసాపత్రాలందజేశారు. మరో 20 మంది అధికారులకు ఉత్తమ సేవా పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎ.గిరిధర్, జిల్లా న్యాయసేవాప్రాధికారిక సంస్థ కార్యదర్శి శ్రీహరి, జడ్పీ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, ఎమ్మెల్సీ సంధ్యారాణి, ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, జిల్లా సంయుక్త కలెక్టరు శ్రీకేష్ లఠ్కర్, సంయుక్త కలెక్టరు-2 నాగేశ్వరరావు, డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్, విజయనగరం ఆర్డీవో శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

భోగాపురం విమానాశ్రయం నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగిపోయాయి. త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్మాణ సంస్థకు పనుల్ని అప్పగించి మూడు, నాలుగేళ్లలో దాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశముంది. విమానాశ్రయం రాకతో జిల్లా అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు ఈ ప్రాంత యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం జిల్లాలోని కొత్తవలస సమీపంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనుంది. పార్లమెంటులో చట్టం కాగానే విశ్వవిద్యాలయం పనులు ప్రారంభమవుతాయి.

విశాఖ నౌకాశ్రయం సమీపంలో ఉండటం, భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుండటంతో పెద్దపెద్ద పారిశ్రామిక సంస్థలు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే కొత్తవలస సమీపంలో ఆయుర్వేద ఔషధాల తయారీ పరిశ్రమ ఏర్పాటుచేయడానికి పతంజలి గ్రూపు ముందుకొచ్చింది. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోను పారిశ్రామిక పార్కుల్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా ఏర్పడే పరిశ్రమల కోసం 1,315 ఎకరాలతో ల్యాండ్‌బ్యాంకును ఏర్పాటుచేశామన్నారు. జిల్లాలో రానున్న ఆరు నెలల కాలంలో రూ.22 కోట్ల పెట్టుబడితో 12 పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

చంపావతి నదిపై నిర్మాణంలో ఉన్న తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ప్రాజెక్టుగా ప్రకటించింది. 2018 డిసెంబరు నాటికే దాన్ని పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించాం. ప్రాజెక్టు పూర్తికి నాబార్డు ద్వారా రూ.250 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాను పరిపూర్ణ పారిశుద్ధ్య జిల్లాగా, బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా రూపొందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. 2014 అక్టోబరు 2 నాటికి జిల్లాలో కేవలం 9 శాతం కుటుంబాలకు మాత్రమే మరుగుదొడ్లుండేవి. జిల్లా యంత్రాంగం కృషితో ప్రస్తుతం అది 37.87 శాతానికి చేరుకుంది. 2018 మార్చి నాటికి జిల్లాని బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా రూపుదిద్దేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ ఏడాది ఆగస్టు నుంచి అక్టోబరు 2 నాటికి మరో లక్ష వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం సంకల్పించింది.

రైతులు సాగు ఖర్చులు తగ్గించే లక్ష్యంతో వ్యవసాయ యాంత్రీకరణను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది రూ.12.23 కోట్ల విలువైన యంత్ర పరికరాల్ని రాయితీపై అందిస్తున్నాం. రైతు రథం పథకంలో జిల్లాకు 320 ట్రాక్టర్లు మంజూరయ్యాయి. సాగునీటి సౌకర్యం లేని ప్రాంతాల్లో భూగర్భ జలాలను పంటల సేద్యానికి అందించే లక్ష్యంతో ఎన్టీఆర్ జలసిరి పథకం కింద పెద్దఎత్తున బోరుబావుల్ని మంజూరు చేస్తున్నాం. ఇప్పటికే 3,360 బోరుబావులు తవ్వించడం, వాటిలో 546 బోర్లకు సోలార్ పంపుసెట్లను అమరుస్తున్నాం.

జిల్లాలో గతేడాది రూ.451 కోట్లతో 20,450 ఇళ్లను మంజూరుచేసి ఇప్పటివరకూ 4,685 ఇళ్లు పూర్తిచేశాం. ఈ ఏడాది రూ.393 కోట్లతో 16,183 ఇళ్లను కేటాయించాం. వచ్చే ఏడాది రూ.138 కోట్లతో మరో 9,250 ఇళ్లను మంజూరుచేయనున్నాం. జిల్లాలో ఇల్లు లేని కుటుంబాలన్నీ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నిజం చేసుకోవాలి.

ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో పెద్దఎత్తున రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సౌరవిద్యుత్తును వినియోగిస్తూ విద్యుత్తు ఛార్జీలపై చేసే వ్యయాన్ని ఆదా చేయడంలో రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో ఉంది. విజయనగరం మున్సిపాలిటీ, కలెక్టరేట్‌తో సహా వ్యవసాయ పంపుసెట్లు, తాగునీటి పథకాలకు, పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రుల్లో 457 సౌరవిద్యుత్తు యూనిట్లను ఇప్పటికే ఏర్పాటుచేశాం. జిల్లాలో ఇప్పటివరకూ 9,267 కిలోవాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో కూడిన సౌరవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. వాటి ద్వారా 1.11 లక్షల యూనిట్ల విద్యుత్తును ఆదా చేయడంతో పాటు 77.84 లక్షల కిలోల హరితగృహవాయువులు పర్యావరణంలోకి విడుదల కాకుండా నివారించగలుగుతున్నాం.


విజయనగరం పట్టణంలోని విజ్జీ స్టేడియంలో రూ.20 కోట్ల వ్యయంతో 360 మందికి శిక్షణ ఇచ్చే విధంగా ఏపీ మోడల్ స్పోర్ట్స్ స్కూల్, రూ.3 కోట్లతో తాటిపూడి జలాశయంలో వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు ప్రతిపాదించాం.

గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత తాగునీటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. గ్రామాల్లో కుళాయిల ద్వారానే ప్రతి ఇంటికీ తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో రూ.78 కోట్లతో జిల్లాలోని 175 ఆవాస ప్రాంతాలకు తాగునీటినందించేందుకు మూడు భారీ తాగునీటి సరఫరా పథకాల నిర్మాణాన్ని చేపట్టాం.

రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ సహకారంతో రూ.1 కోటి వ్యయంతో ఇటీవలే ఒక సంచార ఆసుపత్రిని ప్రారంభించాం. దాంట్లో లేబొరేటరీ, డయాగ్నస్టిక్ సేవలు, అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు వీలుంటుంది. వైద్యుడు ఉంటారు. జిల్లాలోని గిరిజనులకు వైద్యం అందించేందుకు ఆరోగ్య రథం జిల్లాకు కేటాయించడం అభినందనీయం. జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాకాలంలో మలేరియా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యలతో ఎలాంటి మరణాలు సంభవించకుండా నివారించగలిగాం. గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో రూ.10.1 కోట్లతో అదనపు భవనాలను నిర్మిస్తున్నాం.

విద్యారంగంలో, విద్యాబోధనలో అనేక మార్పులొస్తున్నాయి. తన ఎంపీ నిధుల మంజూరులో జిల్లాలో విద్యావసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేంద్రమంత్రి అశోక్ స్ఫూర్తితో చిట్టిగురువుల కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా చేపట్టి వయోజన విద్యను ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు.

ఫలవిందు..



ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, విజయనగరం ప్రజల ఆరాధ్యదేవత శ్రీపైడితల్లి అమ్మవారు శ్రావణమాసం నాలుగో మంగళవారం పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణ, నైవేద్యంలో భక్తులకు కనువిందు చేశారు. చదురుగుడి తల్లికి భక్తుడు భక్తితో సమర్పించిన ఆపిల్‌పండ్లు, జిలాబిలు నైవేద్యంగా సమర్పించగా వనంగుడి తల్లికి మరో భక్తుడు ఇచ్చిన ఆపిల్, జామి, బత్తాయి పండ్లను ఎంతో సుందరంగా అలంకరించారు. ఈ నైవేద్య, అలంకరణలో భక్తులు తల్లిని దర్శించి తరించారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్.

చదురుగుడిలో చండీహోమం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పైడితల్లి అమ్మవారి చదురుగుడి ఆలయ ప్రాంగణంలో నెలలో మూడో మంగళవారం పురస్కరించుకొని తల్లికి విశేష చండీహోమం నిర్వహించారు. వేదపండితులు రాజేష్, శంబర శంకరం మంత్రోచ్చారణలతో అగ్నిహోమాలు జరిగాయి. దోషనివారణ హోమ స్తోత్రాలు పటించారు. హోమాల్లో ఈవో భానురాజా, ఆలయ సిబ్బంది రామారావు, అప్పలనాయుడు, భక్తులు పాల్గొన్నారు.



చండీహోమాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు, పాల్గొన్న భక్తులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారు

- మంత్రి గంటా శ్రీనివాసరావు



తెదేపా జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా, తెదేపా నాయకులు

విజయనగరం కోట, న్యూస్‌టుడే: నందమూరి తారకరామారావు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగువారి గొప్పతనం, కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటారని రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళవారం విజయనగరం మండలం దుప్పాడలో జరుగుతున్న ఉత్తరాంధ్రా తెదేపా కార్యకర్తల శిక్షణ శిబిరంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సమాజమే దేవాలయమని, పేదప్రజలే దేవుళ్లని వస్త్రం, ఇళ్లు, ఆహారం ప్రతి పేదవాడికి అందించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని ఆయన చెప్పారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెదేపా ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. దేశంలో ఏ రాజకీయపార్టీ కల్పించని విధంగా తెదేపా కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని, గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు తాము తెలుగుదేశం పార్టీ కార్యకర్తలమని గర్వంగా చాటిచెప్పుకొనేలా చంద్రబాబు పార్టీని విజయంపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. మంత్రి లోకేష్ బాబు ఆధ్వర్యంలో కార్యకర్తలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు త్వరలో అందనున్నాయని ప్రకటించారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడు అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పారు. శిక్షణ తరగతుల డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఇతర పార్టీల్లో లేని గౌరవం, మర్యాద తెదేపాలో ఉన్న వారికి దక్కుతుందని చెప్పారు. ముందు తెదేపా జెండాను ఎగురవేసి ఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా సీనియర్ నాయకుడు తూముల భాస్కరరావును మంత్రి గంటా శ్రీనివాసరావు సన్మానించారు. ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, ఏంఎసీ ఛైర్మన్ సైలాడ త్రినాథ్, మండల తెదేపా అధ్యక్షుడు బొద్దల నర్సింగరావు, నాయకులు శ్రీధర్, సమన్వయకర్త నాగరాజుతో పాటు అరకు, పాడేరు, ఇచ్ఛాపురం, గజపతినగరం, విజయనగరం నియోజకవర్గాల కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి గిరిధర్

అమరుల అడుగుజాడల్లో నడవాలి

విజయనగరం (న్యాయవార్త విభాగం), న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడల్లో నడుద్దామని, ప్రతి ఒక్కరూ కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. దేశసేవలో ఎంతో మంది సైనికులు ప్రాణాలు అర్పిస్తున్నారని, వారిసేవలు అత్యున్నతమైనవని చెప్పారు. న్యాయశాఖ సిబ్బంది మరింత కష్టపడి త్వరగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, రాష్ట్ర న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు కేవీఎన్.తమ్మన్నశెట్టి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఐ.సురేష్, కార్యవర్గం, న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జెండా ఎగుర వేసిన డీఈ టెక్నికల్



ఈపీడీసీఎల్‌లో జెండా వందనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఈపీడీసీఎల్ విజయనగరం సర్కిల్ దాసన్నపేట విద్యుత్తు భవన్‌లో జెండా వందన కార్యక్రమం చర్చనీయాంశమైంది. మంగళవారం జాతీయ జెండాను సర్కిల్ అధికారి గాకుండా డీఈ టెక్నికల్ వెంకటేశ్వరరావు ఎగుర వేయడమే ఇందుకు కారణం. పర్యవేక్షణ ఇంజినీరు ఎన్.గంగాధర్ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించడానికి ఉదయమే విద్యుత్తు భవన్ కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో అధికారులు, సిబ్బంది తక్కువ మంది ఉన్నారు. దీంతో సిబ్బందిని, అధికారులను పిలిపించాలని ఎస్.ఈ. చెప్పారు. ఉదయం 8.30 గంటల సమయంలో కూడా అధికారులు, సిబ్బంది పలుచగా ఉండటంతో ఆయనకు కలెక్టరేట్ నుంచి కబురు రావడంతో వెళ్లిపోయారు. దీంతో ఎస్ఈ సూచనల మేరకు జెండా ఎగుర వేసినట్లు డీఈ టెక్నికల్ వెంకటేశ్వరరావు తెలిపారు. సాధారణంగా జెండాను ఉదయం 8 గంటల లోపు ఎగురవేసి, సాయంత్రం 5 గంటలకు కిందకు దించాల్సి ఉందని, సకాలానికి సిబ్బంది రాకపోవడం, అందరు హాజరుకాకపోవడంపై ఆయన అసంతృప్తి చెందినట్టు తెలుస్తోంది. ఈ విధంగా డీఈ టెక్నికల్ జెండా ఎగుర వేయడానికి దారి తీసిన పరిణామాలపై ఉద్యోగవర్గాల మధ్య చర్చ జరిగింది. తుదకు సర్కిల్ అధికారి లేకుండా జెండా పండుగను నిర్వహించారు.

కోరుకొండ సైనిక్‌స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం



జాతీయ జెండాను ఎగరవేస్తున్న రుద్రాక్ష అత్రి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం కోరుకొండ సైనిక్‌స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కల్నల్ రుద్రాక్షఅత్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విద్యార్థులు నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశ సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల జీవితచరిత్రలను చదివి జీవితంలో అమలు చేయాలని కోరారు. ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని కష్టపడి సాధన చేస్తే బంగారు భవిష్యత్తు మీ సొంతమవుతుందని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ జి.జి.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాకానికి అవమానం



సరిచేసి ఎగరేసిన జాతీయ పతాకం

సాలూరు న్యూస్‌టుడే: సాలూరు పురపాలక సంఘ కార్యాలయంలో సిబ్బంది పొరపాటుతో జాతీయ పతాకానికి అవమానం జరిగింది. పుర అధ్యక్షురాలు జాతీయ పతాకం ఎగరేసే సమయంలో సగం వరకు వెళ్లి చిక్కుండిపోయింది. దానిని సరిచేసే సమయంలో తిరగేసి కట్టినట్లు బయటపడింది. వెంటనే సిబ్బంది గుర్తించి దాన్ని సరి చేశారు. సిబ్బంది తీరుపై కమిషనర్ ఎం.ఎం.నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు.

గిరిజనాభివృద్ధికి ప్రత్యేక నిధులు



పార్వతీపురంలో ఐటీడీఏ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పీవో లక్ష్మీశ

బెలగాం, న్యూస్‌టుడే: మహనీయుల త్యాగాల ఫలితంగా సమాజంలో అన్ని వర్గాల వారు అభివృద్ధి ఫలాలను పొందుతున్నారని ఐటీడీఏ పథక నిర్వహణాధికారి డాక్టర్ లక్ష్మీశ అన్నారు. మంగళవారం పార్వతీపురంలోని ఐటీడీఏ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో జాతీయ పతకాన్ని పీవో ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చడానికి కారకులైన త్యాగధనులకు అందరం నివాళులర్పిద్దామన్నారు. ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందన్నారు. మారుమూల గిరిశిఖర గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏ పరిధిలో అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాల గురించి ప్రగతి నివేదికను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనకు కృషి చేయాలి

కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: అవినీతి రహిత పాలన అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాలను తగ్గించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయాలి. రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం ద్వారా జిల్లాను భూ వివాదరహితంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో మూడు రోజులు పర్యటించాలని, 2018 నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్, సంయుక్త కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, డీఆర్వో కె.సాల్మన్‌రాజ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమణమూర్తి, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రిలో: జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ టీవీ రమణయ్య జెండాను ఎగురవేసి ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి, రోగులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు

క్రీడాభివృద్ధికి కృషి చేయాలి

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాలో క్రీడాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని క్రీడా అధికారి ఎన్.సూర్యారావు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా క్రీడా శాఖ కార్యాలయంలో ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రీడాభివృద్ధికి సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రమేష్, జగన్, ఒలింపిక్ సంఘం నాయకులు మల్లిబాబు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ARMY RECRUITMENT COACHING
By Ex. Defence personnel
from 17th - 20th, Aug. 17.
Qualification: 10th / Inter / Degree / Polytechnic / B.Ed.,
Age : 17 - 24 Years.
Address : Opp : SBI, Lakkidam Jn. Gantyada Mandalam. Vizianagaram District.
Phone No. 7674039702

మహనీయుల సేవలు స్ఫూర్తిదాయకం



కార్యక్రమంలో పాల్గొన్న వాణిజ్య మండలి సభ్యులు

విజయనగరం కోట, న్యూస్‌టుడే: పట్టణంలోని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ జెండాను జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు బీహెచ్‌ఎస్ఆర్ ప్రభూజీ, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎమ్.లక్ష్మణరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరం యువత, విద్యార్థులు స్వాతంత్ర్యం సాధనకు కృషి చేసిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మువ్వల గంగాప్రసాద్, జేఏసీ మాజీ అధ్యక్షులు శేషావతారం తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య మండలి కార్యాలయంలో...

విజయనగరం కోట, న్యూస్‌టుడే: విజయనగరం వాణిజ్య మండలి అధ్యక్షుడు పీఎస్‌సీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రతిభావంతులకు ఉపకారవేతనాలను అందించారు. కార్యక్రమంలో వాణిజ్య మండలి కార్యదర్శి కట్టమూరి ప్రభాకరరావు, ఉశిరకల చంద్రశేఖర్, కె.నరిసింహం తదితరులు పాల్గొన్నారు.

SHILPARAMAM ARTS, CRAFTS & CULTURAL SOCIETY
ANDHARA PRADESH, VIJAYAWADA.

Short Tender Notice No: 02 / 1947 / SACCS / SE / VZM / 2017-18, dt: 10.08.17

Sealed tenders are invited from the eligible class - III, Civil contractors, registered Under G.O. Ms. No.94, dt: 01.07.2003, who is having experience in similar nature of works.

Name of the Work	Estimated Contract value in Rs. in lakhs
a) Providing Landscaping and Plantation. b) Supply and installation of Children Play Equipments in Child play area. c) Providing Pathways and Trekking path. d) Gallery Flooring and Sound Room at Amphitheatre. e) Providing sound System and. f) Providing Stage Lighting works at Amphitheatre in **Shilparamam, Vizianagaram.**	Rs. 38,78,546/-

Interested Contractors are requested to take the tender schedules form O/o. Special Officer, Shilparamam, Door No:54-16-1/18c, Plot No: 56, Central Exise Colony, Road No: 2, Gunadala, Vijayawada-520 008, A.P., on payment Rs. 2,500.00 (non-refundable). Demand Draft drawn in favour of **Special Officer, Shilparamam, Hyderabad** from Dt: 16.08.2017 to 23.08.2017 upto 1.00pm. Filled & Completed schedules to be submitted at 3.00 pm on dt: 23.08.2017 in Tender Box and the bids will be opened on the same day at 4.00pm. The undersigned reserves the right to accept or reject the tenders in part or in full without assigning any reasons and he shall have sole discretion. For further details may view **www.shilparamamap.net** and contact mobile number: **88866 52035.**

sd/- Special Officer

ప్రతిభకు పట్టం...



ప్రజాసేవలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం గుర్తించి ప్రశంసించింది. మంత్రి గంటా శ్రీనివాసరావు ఉత్తమ అధికారులకు పురస్కార పత్రాలు అందజేశారు. మంత్రి నుంచి పురస్కారం అందుకుంటున్న జడ్పీ సీఈవో అనిత.

జి.విజయలక్ష్మి- ముఖ్య ప్రణాళిక అధికారి	ఎంవీ రమణమూర్తి పర్యవేక్షక ఇంజినీరు ఆర్‌డబ్ల్యూఎస్	ఏఈ రాబర్ట్స్ ఐసీడీఎస్ పథక సంచాలకులు	ఎం.శ్రీనివాసరావు సహాయ సంచాలకులు వ్యవసాయ మార్కెటింగు శాఖ	పీవీపీవీఎస్ భాను రాజా, కార్యనిర్వహణాధికారి పైడితల్లమ్మ దేవస్థానం	ఎస్.రామారావు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పశు సంవర్థక శాఖ	ఎం.మురళీకృష్ణ అటవీ పరిధి అధికారి, కురుపాం	కె.రామారావు ఉప అటవీ పరిధి అధికారి	వి.లావణ్య ఉప అటవీ పరిధి అధికారి సామాజిక విభాగం	డీవీఎస్ ప్రసాద్, ఉప కార్యనిర్వహక ఇంజినీరు పంచాయతీరాజ్	కె.సత్యనారాయణ, సహాయ కార్యనిర్వహక ఇంజినీరు, ఆర్‌డబ్ల్యూఎస్	వాణి పండా, పర్యవేక్షకులు సాలూరు ప్రాజెక్టు అధికారిణి	జి.శ్రీరామమూర్తి, పర్యవేక్షకులు పాఠశాల విద్య, జిల్లా శాఖ	ఎన్.సుబ్బారావు పరిపాలన అధికారి వృత్తి విద్య	ఆర్.సురేష్ జిల్లా సమన్వయకర్త సాక్షరభారత్	వాక సత్యనారాయణ సహాయ జనరల్ మేనేజర్, స్త్రీనిధి	బి.లక్ష్మినారాయణ ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి	ఎన్.సుబ్రహ్మణ్యం అసిస్టెంట్ కమిషనర్ కార్మిక శాఖ	వి.పద్మావతి సహాయ రిజిస్ట్రార్ సహకార కార్యాలయం	కె.ప్రవీణ్‌కుమార్ రవాణా శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్	జి.సృజన రవాణా శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్	పి.సత్యకుమార్ ఉప కమిషనర్ వాణిజ్య పన్నులు	వై.విజయభాస్కరరావు సహాయ ఉప కమిషనర్ వాణిజ్యపన్నులు	

తిరంగా ...సప్తపదుల వేడుక

వాడవాడలా దేశభక్తి ఉప్పొంగింది.. మదిమదిలో మువ్వన్నెలు మురిసిశాయి.. భరతమాతకు జయజయ ధ్వానాలు మిన్నంటాయి.. జిల్లాలో భారత సప్త పదుల స్వాతంత్ర్య వేడుక మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది.. చిన్నారుల నుంచి పెద్దవారు వరకు జాతీయ పతాకాన్ని చేతపట్టి ర్యాలీలు, ప్రదర్శలతో భరతమాత ముద్దు బిడ్డలమని చాటారు... ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు.. ప్రధానంగా జిల్లా కేంద్రం పోలీస్ క్రీడా మైదానంలో జరిగిన వేడుకలు వైభవంగా జరిగాయి... పోలీసులు కవాతులతో చూపరులను కట్టిపడేశారు.. విద్య, వినోద, దేశభక్తి నృత్య ప్రదర్శనలు, విన్యాసాలతో చిన్నారులు ఆకట్టుకున్నాయి... అబ్బురపరిచాయి...జిల్లా ప్రతిభా పాటవాలు తెలిపే కార్యక్రమాలు కనువిందు చేశాయి...

– న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు, కోట, కంటోన్మెంట్



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు



వేడుకలను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నిఘా నీడలో



నేను సైతం దేశ సేవలో..



విద్యార్థుల స్వేచ్ఛాగీతిక



అబ్బురపరిచిన విన్యాసం

Downloaded from PaperBoy App https://goo.gl/yR30lf

జిల్లా వ్యాప్తంగా ఘనంగా భారత స్వాతంత్ర్య వేడుకలు



జయహో..

ఆకట్టుకున్న విన్యాసాలు...

విజయనగరం ఆర్‌సీఎం సెయింట్ అంథోని ఉన్నత పాఠశాల, సెయింట్‌జోసెఫ్ ఆంగ్లమాధ్యమ, సెయింట్ ఆన్స్ బాలికల ఉన్నత, సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల, విజయనగరం కంటోన్మెంట్ పురపాలక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మాస్‌డ్రిల్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



రూ.56.71 కోట్ల ఆస్తుల పంపిణీ

వేడుకల్లో భాగంగా మంత్రి గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎమ్మెల్సీ సంధ్యారాణి, ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు 1418 మంది లబ్ధిదారులకు రూ.56.71 కోట్ల విలువ గల ఆస్తులు, స్వయం ఉపాధి యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం సమాచార, డ్వామా, డీఆర్‌డీఏ, వైద్యఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ, గృహనిర్మాణ, వ్యవసాయ, అటవీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్, మత్స్య తదితర శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పరిశీలించారు.

గుండెల నిండా దేశభక్తితో

వివిధ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కుమరాం కేజీబీవీ, విజయనగరం ఫోర్ట్‌సిటి, చీపురుపల్లి ఏపీఆర్‌ఎస్,ం పోలీస్‌సంక్షేమ పాఠశాల, గంట్యాడ ఏపీఎమ్‌ఆర్‌ఎస్, బాడంగి ఏపీఆర్‌ఎస్ విద్యార్థులు సాంస్కృతిక నృత్యాల్లో పాల్గొన్నారు. భరతమాతను స్మరిస్తూ ప్రదర్శించిన నృత్యాలు అహో అనిపించాయి. బాడండి ఏపీఆర్‌ఎస్(ప్రథమ), గంట్యాడ ఏపీఎమ్‌ఆర్‌ఎస్ (ద్వితీయ), పోలీస్‌సంక్షేమ పాఠశాల(తృతీయ) స్థానాల్లో నిలిచాయి.



ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన



భారత మాతకు జేజేలు



మేము సైతం పెద్దలు చూపిన బాటలో..

శకటాయ మానం

ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను శకటాల రూపంలో వివరించాయి. ఆర్‌డబ్ల్యూఎస్, విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్, పశుసంవర్ధకశాఖ, గృహ, డ్వామా, వెలుగు, అటవీ, పౌరసరఫరాలు, పోలీస్, అంగన్‌వాడీ, వైద్యఆరోగ్య, వ్యవసాయ, అగ్నిమాపక శాఖలు శకటాలను ప్రదర్శించాయి. సర్వశిక్షా అభియాన్ (ప్రథమ), ఐసీడీఎస్ (ద్వితీయ), పశుసంవర్ధకశాఖల శకటాలు విజేతలుగా నిలిచాయి.

సర్వశిక్షా అభియాన్ (ప్రథమ)



మహిళా శిశుసంక్షేమ శాఖ (ద్వితీయ)




పశుసంవర్ధక శాఖ (తృతీయ)





కవాతు కదనోత్సాహం



ఎన్.గణేష్ జిల్లా సబ్ జైలు సూపరింటెండెంట్, విజయనగరం	పి. కేశవరావు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కొత్తవలస	జీఎస్ వర్మ ఏడీఈ ఆర్‌ఈసీఎస్ చీపురుపల్లి	సీహెచ్ వాసుదేవరావు ఉప ఖజానా కార్యాలయం ఎగువ శ్రేణి గణకులు	బి.ప్రసాదరావు ప్రాంతీయ నిఘా అమలు అధికారి, శ్రీకాకుళం	జి.శంకరరావు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జల వనరుల శాఖ జంఝావతి	ఎస్‌కే వెంకటాచార్యులు ఉప పర్యవేక్షక ఇంజినీరు జల వనరుల శాఖ	రమేష్‌బాబు ముఖ్య ప్రభుత్వ వెయిట్‌లిఫ్టింగ్ శిక్షకులు, విజయనగరం	ఆర్.ప్రసాద్ ఉప సూపరింటెండెంట్ ఆబ్కారీ శాఖ-పార్వతీపురం	ఎంవీఎస్ లోకేశ్వరరావు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆబ్కారీ	ఎం.విజయకుమార్ క్షేత్ర అధికారి నెడ్ క్యాప్

ఉత్తమ సేవా పతకాలు

ఎండీకేవీ ప్రసాద్, సీడీఐ, పీటీసీ విజయనగరం	కేవీ రమణ, పీటీసీ ఏఆర్ ఎస్సై	ఎస్.రవీశ్వరుడు ఏఆర్ ఎస్సై విజయనగరం	సూర్యారావు ఏఆర్‌హెచ్‌సీ విజయనగరం

సేవా పతకాలు

బీవీ జగన్నాథ రావు, ఏఎస్సై డెంకాడ పీఎస్	ఐ.రాజారావు ఏఎస్సై సీసీఎస్ విజయనగరం	ఎస్.రామలక్ష్మి, ఏఎస్సై ఒకటో పట్టణం	జీఎల్‌వీ రమణమూర్తి ఏఆర్ హెచ్‌సీ విజయనగరం	టీఆర్ వర్మ హెచ్‌సీ డీటీసీ	కె.శ్రీనివాసరావు హెచ్‌సీ, పీసీఆర్	టి.హరనాథరావు పీసీ ఒకటో పట్టణం	ఎస్‌వీ రమణ ఏఆర్ పీసీ విజయనగరం	కె.గణపతిరావు ఏఆర్ పీసీ విజయనగరం

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

CLASSIFIEDS

BUSINESS SERVICES

విజయనగరంలో ఎక్కడైనా మీ వివాహాది శుభకార్యములకు మరియు కేటరింగ్‌లకు 10, 15, 20 లీ॥ పెరుగు బకెట్లు, పన్నీరు ఆర్డరుపై సప్లై చేయబడును. Con: 9494112222.

REAL ESTATE

విజయనగరం జిల్లాలో ఎక్కడైనా మీకు నచ్చిన విధంగా "మెటీరియల్ కాంట్రాక్ట్"పై 100% వాస్తుతో ఇల్లు కట్టి ఇవ్వబడును. Con: 9581761234.

FLAT FOR SALE

VZM రింగ్‌రోడ్డులో పోర్ట్‌సిటీ స్కూల్‌కి Opp గా ఉన్న "పవన్ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌లో 975, 1350 Sft లు గల 2/3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు లిఫ్ట్, జనరేటర్‌తో కలదు. G.S.T. లేదు. 9440805682.

VZM, బాలాజీనగర్ న్యూసెంట్రల్ స్కూల్ దగ్గర్లో గ్రూప్ హౌస్ నందు (G+2) 2 BHK Flats (825 Sft) అమ్మకమునకు కలవు. Con: 8008899285.

PLOT FOR SALE

గుర్ల మండలంలో DTCP అప్రూవ్ లేఅవుట్ నందు ఇళ్ళ స్థలాలు అమ్మకమునకు కలవు. వాయిదాల పద్ధతి కలదు. డైరెక్ట్ ఓనర్ శ్రీవెంకటసాయి డెవలపర్స్. 9347734226, 9333469999.

విజయనగరం నూతన రింగ్‌రోడ్‌ని ఆనుకొని రామనారాయణం టెంపుల్ దగ్గర అధునాతన సదుపాయాలతో Vuda Plots అతి తక్కువకు అమ్మకమునకు కలవు. సం॥ 9866416464.

TO-LET

COMMERCIAL

VZM కొత్తపేట నీళ్ళ ట్యాంక్ జం॥ వద్ద మెయిన్ రోడ్డు పక్కన 200 చ॥గజాలు. గొడౌన్+ ఆఫీస్ అద్దెకు కలదు. ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ ఏజన్సీ, కమర్షియల్‌కు. 7702248696.

JOBS

Job Supported Medical Coding & CPC Training for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Vizag. 9032795333.

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ గాయత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 77310 89570, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

థర్మాకోల్& పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై., ✆ 95818 49878, 95818 55164.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

శ్రీ శ్రీనివాస సెప్టిక్లీన్ మీ సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ కొరకు అతి తక్కువ ధరలలో తక్కువ సమయంలో హైటెక్ లోడర్‌తో క్లీన్ చేయబడును. Ph: 9348255859, 9705112247.

HEALTH CARE

న్యూరో ఫిజీషియన్
డా. ఎస్. నర్మద
MD DM (Neuro)
మెదడు, నరముల వ్యాధి నిపుణులు
ప్రతి రోజు మ॥ 2 గం॥ నుండి రా॥ 8 గం॥ వరకు
ప్రతి ఆదివారం ఉ॥ 9 గం॥ నుండి రా॥ 8 గం॥
ఐశ్వర్యా హాస్పిటల్
(న్యూరో, గ్యాస్ట్రో & లివర్ సెంటర్)
Ph:08922-223224, 8008848870 9701559104

శ్రీ బాలాజీ డాక్టర్స్ ప్లాజా
డా॥ I. రాజేష్ వెంకట్
DNB (Gen)DM
(Neuro) Apollo Hospital
మెదడు, నరములు మరియు వెన్నుముక వ్యాధి నిపుణులు
ప్రతి బుధవారం, గురువారం
మ॥ 2గం॥ నుండి 7.30 వరకు
శ్రీ బాలాజీ డాక్టర్స్ ప్లాజా
జీయర్ కాంప్లెక్స్ ఎదురుగా, కోట జం॥, VZM
08922 - 251251, 9666191235

JC స్కాన్స్
డా॥ దేముడుబాబు
MD, DM Neuro Physician
ప్రతి బుధవారం
సా॥ 5 గం॥ నుండి
రా॥ 10 గం॥ వరకు
సంప్రదించగలరు
JC స్కాన్స్ & డయాగ్నోస్టిక్స్
Cell: 7732051906
08922-228879

విశాఖ డాక్టర్స్ ప్లాజా
మెదడు, నరములు మరియు
వెన్నెముక వ్యాధి నిపుణులు
ప్రతి బుధవారం
మ॥ 1గం॥ నుండి సా॥ 7 గం॥
ప్రతి ఆదివారం
ఉ॥ 11 గం॥ నుండి 2 గం॥
Dr. సురేష్ కుమార్ M.D.D.M. (Neuro)
08922 -274243, 9246667726

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
కీళ్ళ వాతమా?
అల్లోపతి చికిత్స
డా॥ బాలాజీ చౌదరి
MBBS, PGDFM, M.Int Med
C.O. (Rheumatology)
Ex. HOD Narayana Medical College, Nellore
• Rheumatoid Arthritis • Ankylosing Spondylitis • Psoriatic Arthritis • Lupus • Juvenile Arthritis • Gout. • Rheumatic Diseases
విజయనగరం
94405 11976
94411 07279
99486 45008

PROFESSIONAL SERVICES

ASTROLOGY

సమస్యలలో సతమతం అవుతున్నారా! అనుకున్న పనులు అవ్వటం లేదా, మీకు జరిగే పనులు జరగటం లేదా, కుటుంబ గొడవలు, మనఃశాంతి స్త్రీ, పు॥లకు ఎటువంటి గుప్త సమస్యలు ఉన్నవారు సంప్రదించండి. శ్రీ చక్రసిద్ధి జ్యోతిష్యం పు॥ రాఘవేంద్ర జ్యోషిగారు, మహారాజు హాస్పిటల్ ఎదురుగా VZM. 9030055589.

REAL ESTATE

FLAT FOR SALE

Ready to Occupy 2 BHK Deluxe Flat for sale, Lift, Car Parking, Generator, CC cam's, Solar, Fire Safety, OHWTC Etc. Adarsh Nagar. Opp S-Convention Beside Royal Enfield Bullet Show Room. Vizianagaram. 9177066989.

PLOT FOR SALE

విజయనగరం పట్టణానికి అతి దగ్గరలో వుడా ప్లాట్స్, DTCP ప్లాట్స్ & పంచాయతీ ల్యాండ్ కన్వర్షన్‌తో ప్లాట్లు అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. Cont: 9494465147.

విజయనగరం పూల్‌బాగ్ కాలనీలో మెయిన్‌రోడ్డుకి అత్యంత సమీపంలో 350 చ॥గ॥ ఉడా ప్లాటు అమ్మకంనకు కలదు. సంప్రదించండి: ✆ 7386699107.

విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ మరియు డూప్లెక్స్ ఇల్లు అమ్మకంనకు కలదు. 2 BHK Starts From 18.99 Lakh 90, 167, 200 ఖాళీస్థలం కలవు. Cont: 9704106467, 9542653111.

TO-LET

విజయనగరం, కంటోన్మెంట్, సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, మునిసిపల్ కొళాయి, కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. అద్దె: 7000/-. Con: 9492520459.

JOBS

Wanted Room Boys at Hotel in Gajuwaka. Salary with Food and Accommodation. Contact: 9985190996.

Hyd 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥వై॥ కావలెను. జీ॥ 12000-16000/- రూం+భోజనం ఫ్రీ చదువులేకున్నా ✆ 8187842675/ 9010995511.

బొమ్మన ఎక్స్‌ప్రెస్ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు సేల్స్‌మేన్, గర్ల్స్, హెల్పర్స్, సెక్యూరిటీగార్డ్స్ కావలెను. పాతబొమ్మన ఎదురుగా, మేడపైన, M.G.రోడ్, VZM.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, పలాస, బొబ్బిలి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572707.

VZM Velex Online కొరియర్ నందు పనిచేయుటకు డెలివరీ బోయ్స్ కావలెను. జీతం + ఇన్‌సెంటివ్ + పెంట్రోల్. సం॥ 9849466068.

VZM, SKLM లో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు - 8 వేలు తరువాత 20 వేలు - 25 వేలు + బైక్. Cont: 9640523050.

గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ మెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (M) కావలెను. మంచి జీతం, భోజన వసతి కలదు. & లేడి హెల్పర్స్ సా॥ 5 to 9.30 PM కావలెను. 9030044105.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont: 9989452173

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

SECURITY GUARDS

వైజాగ్‌లో డాక్‌యార్డు, పోర్టు, స్టీల్‌ప్లాంట్, ఎయిర్‌పోర్టు & సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనికొరకు "సెక్యూరిటిగార్డ్సు" 10th పాస్/ఫెయిల్. జీతం: 12,000/- - 18,000/- రూము, భోజనం కలదు. 9666040900.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

13 రో॥ రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోద్‌పూర్, జైసల్మీర్, బిక్నేర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 185 /- మాత్రమే
సంప్రదించండి: 9000866020, 8008709765

మహానుభావుల త్యాగాల ఫలం... స్వాతంత్య్ర దినం



మాట్లాడుతున్న స్వాతిరాణి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర దినం ఎందరో మహానుభావుల త్యాగాల ఫలమని జడ్పీ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి తెలిపారు. వారిని అందరూ స్మరించుకోవాలన్నారు. మంగళవారం జిల్లా పరిషత్తులో నిర్వహించిన 71వ స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలను వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

పదివేలు వితరణ: దివాంగుల క్రికెట్‌కు ఎంపికైన 15 మంది సభ్యుల బృందానికి పది వేలు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షులు బలగం కృష్ణమూర్తి, జడ్పీ సీఈఓ అనిత, ఉప సీఈఓ శ్రీధర్‌రాజా, అధికారులు, పలువురు జడ్పీటీసీ సభ్యులు, సిబ్బందిపాల్గొన్నారు.

ఎస్పీ అభినందనలు



సేవా పతకాలు, ప్రశంస పత్రాలు అందుకొన్న వారితో ఎస్పీ పాలరాజు

విజయనగరం రింగ్ రోడ్: పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందించి సేవా పతకాలు అందుకున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులకు, సిబ్బందికి ఎస్పీ జి.పాలరాజు అభినందించారు. పోలీస్ పరేడ్ మైదానంలో బుద్ధుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వారి సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

పీటీసీ ఆధ్వర్యంలో: పోలీస్ శిక్షణ కళాశాల(పీటీసీ)లో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజా శిఖామణి మాట్లాడుతూ ప్రతి పోలీసు ఉద్యోగి తనకు అప్పగించిన విధులను నిజాయతీతో సక్రమంగా నిర్వహించినట్లయితే దేశం మరింత పురోభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి.సత్తిరాజు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో రాణించాలి: క్రమశిక్షణతో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎస్పీ పాలరాజు సూచించారు. స్వాతంత్య్ర దినోత్సవం పోలీస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల శర్వాణిలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎస్పీ పాలరాజు, ఆయన సతీమణి జి.లావణ్య పాల్గొని మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలతో చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ పాలరాజు పోలీస్ శాఖ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి, అదనపు ఎస్పీ ఏవీ రమణ, పలువురు విభాగాల డీఎస్పీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

త్యాగధనుల ఆశయసిద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



వైకాపా కార్యాలంలో జెండా ఆవిష్కరణ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సాధనలో త్యాగధనుల ఆశయ సిద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైకాపా రాజకీయ వ్యవహారాల సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. 71వ స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయం, కోలగట్ల నివాసంలో విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగధనుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్య్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, నడిపేన శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఎస్‌వీవీ రాజేష్, పిల్లా పద్మావతి, గంటా చినతల్లి, పిలకా దేవి, పార్టీ నాయకులు పిళ్లా విజయ్‌కుమార్, బొద్దాన అప్పారావు, బాల బ్రహ్మారెడ్డి, జీవీ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర గ్రంథాలయంలో పండుగ



జెండా వందనం చేస్తున్న జిల్లా గ్రంథాలయ సిబ్బంది

విజయనగరం గంట స్తంభం న్యూస్‌టుడే: పట్టణంలో ఉన్న కేంద్ర గ్రంథాలయంలో 71వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయ కార్యదర్శి వి.ఎస్. సూర్యనారాయణ మూర్తి పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. ఎందరో మహానుభావులు జీవితాల త్యాగఫలమే ఈ స్వాతంత్య్ర దినోత్సవం ఫలాలను ఈరోజు అనుభవిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం పూర్వ కార్యదర్శులు కుమార్ రాజా, పాఠకులు పాల్గొన్నారు.

మహాత్ముల త్యాగనిరతి ఎప్పుడూ మరవరాదు



జెండా ఎగుర వేస్తున్న ఆదిరాజు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఎంతో మంది త్యాగధనుల ఫలం ఈ స్వేచ్ఛ అని, దీన్ని నిరంతరం కాపాడుకోవాలని, వారి త్యాగ నిరతిని మనం ఎప్పుడు మర్చిపోకూడదని డీసీసీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు అన్నారు. మంగళవారం 71వ స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఆయన జెండా ఎగుర వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు స్వాతంత్య్రం రావడానికి ఆ నాడు కాంగ్రెస్ పెద్దలు మహాత్మాగాంధీ, డాక్టరు బీఆర్ అంబేద్కర్, నెహ్రూ, తిలక్, లాల్ బహదూర్ శాస్త్రి, భగత్ సింగ్, లాలా లజపతి రాయ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా ఎందరో దేశభక్తుల త్యాగఫలమే కారణం అన్నారు. బొంగ భానుమూర్తి, డోల శ్రీనివాస్, షేక్ ఖలీల్, ఎ.కరీమ్, సైలాడ జగన్మోహనరావు, విమల్‌కుమార్ నాని, లావేటి రామకృష్ణ పాల్గొన్నారు.

హాయ్! బుజ్జీ!!



ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!



'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.


❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్దర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.



ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!





తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?
రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?
వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org
Cell: 80085 51844

గబగబా అనండి!

- SANJEEV'S SIXTH SHEEP IS SICK
- DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?

- కె. లావణ్య, కూచిపూడి



జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.


మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	




మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?

బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?





సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



మొండెంఖల్లులో నిర్మాణంలో ఉన్న దేవాలయం

అక్కడ కుంభకోణం.. ఇక్కడ సేవాభావం..

కురుపాం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో భూములు మింగిన ఘనుడు గణేశ్వరరావు జిల్లాకు చెందిన వ్యక్తికావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. కురుపాం మండల మొండెంఖల్లు అతని స్వగ్రామం కావడంతో మండలంలో ఏ ఇద్దరు కలిసినా ఇదే అంశం మాట్లాడుకోవడం కనిపించింది. ఇతను గ్రామంలోని శిథిలమైన ఆలయాన్ని పడగొట్టి సుమారు రూ.70 లక్షల అంచనా వ్యయంతో ఆలయ పునఃనిర్మాణానికి పూనుకోవడం విశేషం. పరదేశీపాలెం భూదందాలో లంకాజోడు గ్రామానికి చెందిన ఆరిక గుంపస్వామి పేరున భూములు ఉన్నట్లు దస్త్రాల్లో ట్యాంపరింగ్ చేశారు. శ్రీకాకుళం సాయుధ పోరాటంలో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వంతో పోరాడి జైలు జీవితాన్ని గడిపిన గుంపస్వామి చరిత్రను ఇప్పటికీ గిరిజనులు గుర్తు చేసుకుంటారు. అతని కుమారుడు ఆరిక విప్లవకుమార్ ప్రస్తుతం వలసబల్లేరు పంచాయతీ సర్పంచిగా ఉన్నారు. గతంలో తెదేపా మండల పార్టీ కన్వీనర్‌గా పనిచేశారు. భూదందాలో 4.05 ఎకరాలు భూమి ఆయనకు ఉన్నట్లు రికార్డుల్లో చూపించారు.

రెండు ఆటోలు ఢీ: తొమ్మిది మందికి గాయాలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. సాలూరు నుంచి కందులపదం వైపు ఎనిమిది ప్రయాణికులతో వస్తున్న ఆటో, కందులపదం నుంచి మామిడిపల్లి వైపు వెళ్తున్న మరో ఆటో మడతనవలస సమీపంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సాలూరు నుంచి వెళ్తున్న ఆటోలో ప్రయాణిస్తున్న చింతలవలసకు చెందిన తాడంగి జయ, బిడ్డిక పరమేశు, రామభద్రపురం మండలం కొండకెంగువ గ్రామానికి చెందిన భార్యాభర్తలు దండక సీతారామ్, దండస మేరీ, కొట్టుపరువు పంచాయతీ కొత్తవలస గ్రామానికి చెందిన చింతాడ అన్నయ్య, ఒడిశా రాష్ట్రం జోడిగాంకు చెందిన గొరుసు గౌరు, కందులపదం గ్రామానికి చెందిన సింగారపు రామారావు, సింగారపు రఘుభూషణరావు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనం ద్వారా సాలూరు సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. ఇందులో ఐదుగురిని మెరుగైన చికిత్స కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)

గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)

హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)

ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా. 4:00)

బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)

విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)

హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా. 7:00)

బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** హెల్తీ పౌడర్ విత్ బనానా, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** మ్యాంగో సలాడ్, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - పెసర కట్టు, బెండకాయ వేపుడు, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** మాక్రోనీ చీజ్ బాల్స్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - ఫిష్ కలీయ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఫ్రైడ్ బట్టర్ చికెన్, **మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) –** మస్టర్డ్ చికెన్ స్క్వేర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - తోటకూర గారెలు, **మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ –** స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, **సా.5.15: స్నాక్స్ –** వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: **తులసి,** 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **లౌక్యం.**

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **దొంగాట, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: **జ్యోతి లక్ష్మి,** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **స్నేహమంటే ఇదేరా,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **ఒక్కడు,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **కృష్ణగాడి వీర ప్రేమ గాథ.**

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. మామిడిలో కాండంతొలిచే పురుగు - సమగ్ర నివారణ
2. పార్థీనియం కలుపు - సమగ్ర నివారణ
3. బంతి సాగులో మెలకువలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

జైకిసాన్‌లో...

నేటి సాయంత్రం 6.30 గంటలకు

ఆంధ్ర ప్రదేశ్

1. అనంత జిల్లాలో గడ్డి కొరత పశువులను సంతల్లో విక్రయిస్తున్న పోషకులు
2. పండుగలతో అరటికి గిరాకీ మెరిసిన ధరలతో రైతులకు ఊరట

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

చెరకులో కలుపు నివారణ

మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా రైతులు చెరకు సాగు చేస్తున్నారు. సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాధారంగా సాగు చేస్తుంటారు. సరైన వర్షాలు లేకపోవడంతో ఆగస్టు నెలలో కూడా నాటుతున్నారు. వర్షాధారంగా నాటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి వివరించారు.



కలుపు మందు చల్లుతున్న రైతు

చెరకులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు 87ఎ298, 93ఎ145, 97ఎ85, 20001ఎ63, 83ఎ30, కోటి8201, 2000ఎ56 ,2000ఎ225 రకాలు నాటుకోవాలి. ఎకరాకు 20వేల మూడు కళ్ల ముచ్చెలు నాటాలి. ముదురు గెడల నుంచి విత్తనాన్ని సేకరించాలి. ముచ్చెలను పదిశాతం సున్నపు నీటిలో గంట సేపు నానబెట్టి నాటుకుంటే మొలకశాతం పెరుగుతుంది. నాటిన మూడు రోజులలోపు ఎకరాకు రెండు కిలోలు అట్రజిన్ లేదా మెట్రిబ్యుజిన్ 600 గ్రాములు 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. 1.25 టన్నుల చెరకు చెత్తను వరుసల మధ్య పల్చగా కప్పాలి. దీనివల్ల తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కలుపు ఉధృతి తగ్గుతుంది. పీక పురుగును చాలా వరకు నివారించవచ్చు. ఇప్పటికే నాట్లు వేసిన తోటల్లో కలుపు సమస్య మొదలైంది. నివారణకు మెట్రిబ్యుజిన్ 400 గ్రా., 2,4-డి సోడియం సాల్టు 800 గ్రాములు, 200 లీటర్లు నీటిలో కలిపి చెరకు నాటిన 45 రోజులలోపు వరుసల మధ్య పిచికారి చెయ్యాలి.

కలుపు మందులతో– జాగ్రత్తలు: కలుపు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. లేకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. ఎరువులతో కలిపి వాడకూడదు. సిఫారసు లేనిదే 2, 3 మందులు కలిపి పిచికారి చెయ్యకూడదు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

తమలపాకు సాగుకు మేలైన రకాలు

తమలపాకు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. తమలపాకులను తీగ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేస్తారు. వీటిలో తెల్లాకు(కపూరి రకం), బంగ్లా, కారపు ఆకు, దేశవాళీ, మిఠాపాన్ రకాలున్నాయి.

తెల్లాకు రకం: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు అధికంగా వస్తాయి. పలుచగా, లేతాకు పచ్చ రంగులో ఆకులు అండాకారంలో ఉంటాయి. సువాసన కలిగి నోట్లో వేసుకోగానే కరిగిపోయినట్లు అనిపిస్తాయి. బూజు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎండు, కుళ్లు తెగుళ్లను, నీటి ఎద్దడిని తట్టుకోలేవు. చల్లని వాతావరణంలో ఈ తోటలు పెరగవు.

కారపాకు: ఇందులో చిట్టికమ్మరి, గుడ్డుకమ్మరి, వేంపల్లి కారపాకు తదితర రాకాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో వీటిని పండిస్తున్నారు. వీటి ఆకులు మందంగా ముదురాకుపచ్చ రంగులో హృదయాకారంలో ఉంటాయి. ఈ రకాలకు కవటలు తక్కువగా వస్తాయి. వీటి తీగలు కూడా కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల రసంలో ఎక్కువగా యూజినాల్ ఉంటుంది. అందువల్ల ఆకులు కారంగా, ఘాటుగా, లవంగాల రుచిని కలిగి ఉంటాయి. ఇది తెల్లాకు రకం కంటే తక్కువ దిగుబడినిస్తాయి. ఈ తోటలను ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు ఉంచుతారు. కొన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటాయి.

బంగ్లా రకం: ఈ రకాన్ని ఎక్కువగా పశ్చిమబంగ, ఒడిశా, మధ్యప్రదేశ్‌ల్లో కృత్రిమంగా నిర్మించిన పందిళ్లపై పెంచుతున్నారు. వీటి ఆకులు కూడా లేతాకుపచ్చ రంగులో పెద్దవిగా, మందగా హృదయాకారంలో ఉంటాయి. వీటి ఆకుల్లోని రసంలో యూజినల్ తక్కువగా ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. ఈ తోటలను ఎక్కువ సంవత్సరాలు పెంచవచ్చు. ఇవి కొన్ని తెగుళ్లను తట్టుకుంటాయి.

దేశవాళీ రకం: ఈ రకాన్ని బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు పెద్దవిగా అండాకారంలో ఉండి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటి తీగలు కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల్లోని రసంలో కొద్దిగా అనిటోల్ ఉంటుంది. అందువల్ల రుచిగా ఉంటుంది. దిగుబడి మధ్యస్తంగా ఉంటుంది.

మిఠాపాన్: పశ్చిమబంగలోని మిద్నపూర్ జిల్లాలో మాత్రమే ఈ రకాన్ని పండిస్తున్నారు. అన్ని రకాల కంటే ఈ ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆకుల్లోని రసంలో అనిటోల్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకులు, పెద్దవిగా, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో ఉండి అక్కడక్కడా పసుపు పచ్చని మచ్చలు కలిగి హృదయాకారంలో ఉంటాయి. తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తుంటాయి. కనుక జాగ్రత్తగా పెంచాలి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)



ముఖ్యమైన తేదీలు

- ★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు
- ★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు
- ★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11* సెప్టెంబరు
- ★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ మొత్తం ఖాళీలు: 3562
- ★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:**
- ★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
- ★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
- ★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
- ★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
- ★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
- ★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- ★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.ibps.in**

ఉద్యోగాలు

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
- ✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
- ✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడెమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

- ★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
- ★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: *11 సెప్టెంబరు*

వెబ్‌సైట్: nitrkl.ac.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ మొత్తం ఖాళీలు: 15.
- ★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
- ★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
- ★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
- ★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
- ★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
- ★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
- ★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
- ★ మెస్ సూపర్‌వైజర్ - 1.
- ★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
- ★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
- ★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
- ★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
- ★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
- ★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
- ★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్ట్రెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
- ★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
- ★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
- ★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
- ★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

- ★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
- ★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
- ★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
- ★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
- ★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
- ★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
- ★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
- ★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
- ★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
- ★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
- ★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
- ★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to

pratibhadesk@eenadu.net

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True
II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T
R < Y; U ≥ E
C > R < Y
Y > R ≤ E ≤ U
C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S
C ≤ B > Z
P ≥ R = B > Z
Z < R = B ≤ S
C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$
$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$
$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$
$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$
$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Q R T X U P W V S
↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑
Left Right

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి



త్రివర్ణ తిరుపతి..!

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు..వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు..శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు.. అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది.. పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు.

- ఈనాడు,తిరుపతి

ఐకమత్యమే మహా బలం





అధినాయక వందనం: జాతీయ పతాకానికి ముఖ్యమంత్రి వందనం



సాహసమే ఊపిరిగా...

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జలాశయాల చెంతనే చింత..

వర్షాభావంతో కానరాని జలకళ

ఆయకట్టంతా తడవని పరిస్థితి

సాగునీటికి అన్నదాతకు అవస్థ

న్యూస్‌టుడే, బొబ్బిలి

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సాగునీటి పథకాలు జలకళ తప్పాయి. గతంలో నిండుకుండల్లా కనిపించిన జలాశయాల్లో నేడు నీటి మట్టాలు పూర్తిగా దిగజారాయి. దీనివల్ల వీటి చెంత భూములున్న రైతులకే సాగునీటి చింత తప్పడం లేదు. ఇటీవల అన్ని జలాశయాల నుంచి నీటిని విడుదల చేసిన పూర్తిస్థాయిలో కాలువలు పారడం లేదు. పంటపొలాలు తడవడంలేదు. సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో 40శాతం భూముల్లో ఇంకా ఉభాలు పడలేదు. గత ఏడాది కంటె వాతావరణం భిన్నంగా ఉంది. వరినాట్లకు అదును దాటిపోతుండడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. మరో వారం రోజుల్లో వర్షాలు కురవకపోతే ఆశలు వదులుకోవలసిందేనంటున్నారు. ఎగువన పరివాహక ప్రాంతాల్లో వర్షాలు లేనందున జలాశయాలకు ఆశించిన స్థాయిలో నీరు చేరడం లేదని జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు రమణ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న సాగునీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు.

పెద్దగెడ్డ జలాశయం

ఆయకట్టు: 12 వేల ఎకరాలు
పూర్తినీటిమట్టం: 213.80 మీటర్లు
ప్రస్తుత నీటిమట్టం: 207.65మీటర్లు

తాజా పరిస్థితి: జలాశయంలో నీటి మట్టం గతంలో ఎన్నడూలేని విధంగా తగ్గింది. దీనివల్ల కాలువల ద్వారా పూర్తిస్థాయిలో నీరు ప్రవహించడం లేదు. రామభద్రపురం మండలానికి ఇంకా సాగునీరు చేరలేదు. వరినారు మళ్లు ఎండిపోతున్నాయి.

జంఝావతి జలాశయం


రబ్బరుడ్యాం ఆయకట్టు: 7వేల ఎకరాలు
పూర్తి నీటిమట్టం: 123.70మీటర్లు

తాజా పరిస్థితి: రబ్బర్‌డ్యాంకు వచ్చే ఇన్‌ఫ్లో తక్కువగా ఉంది. దీనివల్ల కాలువల నుంచి పూర్తిస్థాయిలో నీరు పారడంలేదు. ప్రస్తుతం జంఝావతి నదిలో నీటిప్రవాహం తక్కువగా ఉంది.

ఒట్టిగెడ్డ జలాశయం

మొత్తం ఆయకట్టు: 16,682 వేల ఎకరాలు
పూర్తిస్థాయి నీటిమట్టం: 121మీటర్లు
ప్రస్తుత నీటిమట్టం: 117.43 మీటర్లు

తాజా పరిస్థితి: జలాశయం నుంచి కాలువకు నీటిని వదిలిపెట్టి 10రోజులవుతున్నా సగం ఆయకట్టుకు మాత్రమే నీరు చేరింది. మిగిలిన భూములకు అందాల్సి ఉంది. వర్షాలు లేకుంటే మరో 10 రోజుల్లో జలాశయం ఒట్టిపోయే అవకాశ ఉంది.



వెంగళరాయసాగర్ జలాశయం

ఆయకట్టు: 24,700 ఎకరాలు
పూర్తినీటిమట్టం: 161 మీటర్లు
ప్రస్తుత నీటిమట్టం: 157.43 మీటర్లు

తాజా పరిస్థితి: ఈ ప్రాజెక్టు నుంచి కాలువలకు నుంచి నీటిని విడిచిపెట్టి సుమారు 15రోజులు దాటింది. శివారు ఆయకటు భూములకు ఇంకా నీరు చేరలేదు. జలాశయంలో నీటిమట్టం తక్కువగా ఉండడమే ప్రధాన కారణం. ఇదే పరిస్థితి కొనసాగితే వారం రోజులకే నీరు సరిపోతుందని అధికారులు అంటున్నారు.

ఆంధ్ర జలాశయం

మొత్తం ఆయకట్టు: 9,800 ఎకరాలు
పూర్తిస్థాయి నీటిమట్టం: 146 మీటర్లు
ప్రస్తుత నీటిమట్టం: 140.7 మీటర్లు

తాజా పరిస్థితి: ఈనెల 5న ఆంధ్ర జలాశయం నుంచి ఆయకట్టుకు నీటిని విడిచిపెట్టారు. ప్రస్తుతం ఆరు మీటర్ల తక్కువ నీటిమట్టం ఉండడంతో కాలువల నుంచి నీరు సక్రమంగా రావడంలేదు. ఇంతవరకు 30శాతం ఆయకట్టు భూములకు మాత్రమే నీరు అందింది. ఇంకా మిగిలిన భూములు తడవక.. ఉభాలు పడక రైతులు సాగునీటికి ఎదురుచూస్తున్నారు.

ప్రతిభా పురస్కారం



తిరుపతిలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభ చూపిన విజయనగరం ఏఆర్‌ఎస్సై, డీఏఆర్ మేదమెట్ల గిరినివాసరావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవార్డు అందించారు. -న్యూస్‌టుడే, తిరుపతి

అలరించిన ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని కబీర్‌షా అండ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. మూడు జిల్లాల నుంచి 40 గాయకులు హాజరయ్యారు. పార్వతీపురానికి చెందిన సీనియర్ గాయకుడు రమణపాత్రో, రచయిత రవికుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మహిళల విభాగంలో పసుమూర్తి శ్రీదేవి (ప్రథమ), బంకురు సింహాచలం (ద్వితీయ), కె. దివ్యభారతి (తృతీయ) స్థానంలో నిలిచారు. వీరంతా సాలూరుకు చెందిన వారే కావడం గమనార్హం. పురుషుల విభాగంలో బొబ్బిలి పట్టణానికి చెందిన కె. రవికుమార్ (ప్రథమ), వై. రవీంద్రనాథ్‌ఠాగుర్ (ద్వితీయ), ఎం. రామకృష్ణ (తృతీయ) స్థానాలు దక్కించుకున్నారు. వీరికి నిర్వాహకులు నగదు ప్రోత్సాహకం అందించారు. కార్యక్రమంలో కబీర్‌షా అండ్ పార్టీ నిర్వాహకుడు బాషా, నర్సింహమూర్తి, ఎస్. రామ్‌ప్రసాద్; సాహుకారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన శ్రీదేవికి బహుమతి ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

శ్రీశ్రీ ఇనిస్టిట్యూట్
గుమ్చి దరి, పెప్సి బిల్డింగ్, VZM
DSC-SGT బ్యాచ్ ప్రారంభం
18/8/17 (8 AM TO 6 PM)
9491837684, 8106501885

వాగ్దేవి కళాశాల శకటానికి బహుమతి



విద్యార్థులతో కలిసి ధింసా నృత్యం చేస్తున్న రిజిస్ట్రారు ఉమామహేశ్వరరావు

తుమ్మికాపల్లి(కొత్తవలస), న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన 71వ స్వాతంత్య్ర దిన వేడుకల్లో.. కొత్తవలస మండలం తుమ్మికాపల్లి వద్ద గల వాగ్దేవి విద్యా సంస్థల తరపున ప్రదర్శించి ఉత్తరాంధ్ర జానపద కళల శకటానికి ప్రథమ బహుమతి లభించినట్లు ఆ విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కుమార్‌బాబు విలేకరులకు తెలిపారు. ఈ వేడుకల్లో వాగ్దేవి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థలు తప్పెటగుళ్లు, ధింసా నృత్యం, కోలాటం, చిటికెల భజన ప్రదర్శించినట్లు వివరించారు. విద్యా సంస్థకు మొదటి బహుమతిని ఏయూ ఉప కులపతి డాక్టర్ జి. నాగేశ్వరరావు, రిజిస్ట్రారు డాక్టర్ వి. ఉమామహేశ్వరరావు ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా ఆయా బృందాలతో కలసి రిజిస్ట్రారు ఉపమామహేశ్వరరావు కదం కదిపారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

